SREE
KANTHMATHI

కాంతామతి.



[ఐదంకముల నాటకము]

గ్రంథకర్త.
సంపూర్ణ రామాయణము' పురూరవ, సీతాకల్యాణము' మారుతివిజయము.
మారుతిమైరావణ సంగ్రామము, జగన్మోహన, పద్మినీలోకబాంధవము,
ఇత్యాది నాటకకర్తయగు;

గూడూరు కోటీశ్వరరావుగారు.

ప్రకటనకర్త.
జనరల్ బుక్కుడిపో
బెజవాడ, కృష్ణాజిల్లా.

ఏడవకూర్పు 2000 ప్రతులు.

శ్రీ సీతారామాంజనేయప్రెస్‌లో ముద్రింపబడియె.
రాజమండ్రి.

1933

వెల రు 0-12-0.

ఈనాటకము నందలిముఖ్యపాత్రలు

పురుషులు

ప్రతాపసేనుడు—కథానాయకుడు.

కొండభట్టు—ప్రతాపసేనుని గురువు.

ఉత్తమశీలుడు—వైశ్యుఁడు.

దుష్టబుద్ధి—మహాపాతకపురపు రాజు.

మహాపాపి అనృతవాది—దుష్టబుద్ధి మంత్రిలు.

మహానీచుడు—దుష్టబుద్ధి సేవకుడు

దొంగ.

దుర్వాసుడు—ఒకముని.

స్త్రీలు

కాంతామతి—ప్రతాపసేనుని భార్య కథానాయిక

కాంచనమాల—ప్రతాపసేనుని వేశ్య.

రత్నమాల—వేశ్యదాసి.

చంద్రరేఖ—కళింగరాజు పుత్రిక.

కొందరు దాసీలు మఱికొందఱు వేశ్యలు.

ప్రదర్శకులకుసూచన.

లిఖితరూపకమగు నాయనుమతిని పొందనివారు

ఈ నాటకమును ప్రదర్శింపగూడదు

అటుగాక స్వతంత్రించిన వారలు నానష్టమునకు పాత్రులగుదురు.

ప్రకటనకర్త కందుల గోవిందము

బెజవాడ.

ఏడవ ముద్రణ పీఠిక.

భారతీయ సోదరులారా.

"కాంతామతి నాటకము ఏడవకూర్పు కూడ వెలసినదని వచియించుట కెంతయు సంతసించుచున్నాఁడను. ఈ నాటక మనేక నాటక సంఘములవారు ప్రదర్శించుచుండిరి. అందుకొన్ని సంఘముల వారు" దుర్బుద్ధికిని రాజకుమారులకు" ను కొన్ని పద్యములుంచిన బాగుండునని పలుమారులు వ్రాయుచుండిరి అందుచే వారల యిష్టము నీడేర్చితిని.

మఱియు "ప్రతాపసేనుడు" సర్వముఁ గోల్పోయి కాంతారమున కరిగి నిజకాంత కాంతామతి" యన్వేషణము యిదివఱలో విభ్రాంభమున నుంచితిని ఆయారంగమును యిపుడు "తృతీయాంకమున" తుదియరంగముగ వ్రాసియున్నాఁడను గాన ప్రదర్శకులారంగమునుఁ గూడ ప్రదర్శింతురుగాక యని వాకొర్కె.

ఆంధ్రసోదరులెల్లరు ప్రథమ ద్వితీయ తృతీయ చతుర్థ పంచమ ముద్రణములందుఁ జూపిన యాదరణ మీ ఏడవముద్రణమున గూడ జూపెదరు గాక యని యెల్లరకుఁ బ్రార్థించెదను.

ఇట్లు.

ప్రకట కర్త కందుల గోవిందము
బెజవాడ


సంపూర్ణ రామాయణ

(గ్రంథకర్త: గూడూరు కోటీశ్వరరావుగారు.)

ఇందు బ్రహ్మాదిదేవతలు రక్కసులవలన బాధలుపడలేక శ్రీమహావిష్ణువుకు ప్రార్థింప శ్రీమహావిష్ణువు దశరధునకు పుత్రుడుగా జనించుట విశ్వామిత్రుని యాగసంరక్షణము శిలరూపమైపడియున్న అహల్యను తన పాదరజముచే శాపవిముక్తంజేయుట హరువిల్లువిరిచి సీతను బెండ్లాడుట, త్రోవలో యెదురొడ్డినిన పరశురాముని గర్వభంగము సర్చుట కైకవరములచే సీతారామలక్ష్మణులు అరణ్యమునకు వెడలుట, దశరధుడు పుత్రప్రేమచే విగతజీవుడగుట, కౌసల్య విచారము కైకతనకుమారుడగు భరతునకు రాజ్యప్రాప్తిగలిగినదనిసంతోషము భరతుడు కైకను దూషించి, చిత్రకూట పర్వతారణ్యముననున్న సీతారామలక్ష్మణులను రాజ్యమునకు వచ్చి పట్టాభిషిక్తుడవుగమ్మనట పట్టాభిషేకముచేయుమని తన పాదుకలను భరతున కొసంగుట పాదుకాపట్టాభిషేకము, శూర్పణఖ ముక్కుచెవులుకోయుటచే రావణాసురునకెఱింగింప రావణుడు కోపోద్దీపితుండై మారీచుని మాయలేడిగా బంపి సన్యాసివేషమున సీతనపహరించుట, రామలక్ష్మణులుసీతంగానక చింతిల్లుట, సుగ్రీవ సఖ్యమున సీతజాడను తెలిసికొనుట, వాలిసంహారము, హనుమంతుడు లంకబ్రవేశించి సీతంగాంచి అక్షయుని జంపి వనమువిధ్వంసము జేయుట, రావణుడు మండిపడి తోకకు అగ్ని దగుల్పుమని యాజ్ఞనీయ ఆయగ్నితోనే లంకాపురి దహింపజేయుట, అంగద రాయభారము నిష్ఫలంబగుట, రామలక్ష్మణ సుగ్రీవ హనుమంత జాంబవంతాదులతో సముద్రమున సేతువుగట్టి లంకబ్రవేశించుట, ఇంద్రజిత్తువధ. లక్ష్మణమూర్ఛ, హనుమంతుడు సంజీవిచే లక్ష్మణుని బ్రతికించుట, రామ రావణయుద్ధము, రాముడు రావణుని విగతజీవుని జేయుట, సీతఅగ్నిప్రవేశము, శ్రీరామపట్టాభిషేకము మొదలగు సంశములతో, నలరారుచున్నది. చక్కని పాటలుగలవు. వెల స్వల్పము. ఫలమధికము.

వెల 1—4—0

వలయువారు:—జనరల్ బుక్కుడిపో బెజవాడ, కృష్ణాజిల్లా.



కాంతామతి.

ప్రస్తావన.

[ప్రవేశము—నటుడు.]

శా. శ్రీరామామణిసొంపు తా నురమునం ♦ జెన్నొందగాఁ దాల్చి బల్
గారామొప్పగ మౌనిబృందముల భ ♦ క్తశ్రేణి రక్షింపుచున్
క్రూరాత్ముల్ గను దుష్టమానసుల ని ♦ ర్మూలంబుగా జేయుచున్
బేరుంగాంచిన విష్ణుమూర్తి యిడుతన్ ♦ బెంపారు నైశ్వర్యముల్.

ఇంకను నటి రాకున్నదే నటీ! యిటురమ్మ.

[ప్రవేశము—నటి]

నాధా! సెలవు?

నటు—నేఁడు నూతనముగా జేయఁబడిన కాంతామతి నాటకముఁ బ్రదర్శించవలెనుగదా? నటకులు సిద్ధముగానుండిరా?

నటి—సిద్ధముగనేయుండిరి మనమును తీవ్రపడవలయును.

నటు—చెలీ! ఇంక జాగుసేయక నీ గానకళానైపుణ్యముఁ జూపి యించుకంత సంతసింపఁజేయుము.

నటి—ఏ ఋతువును గురించి వర్ణింతును?

నటు—పోనిమ్ము ఋతువులను లెమ్ము ఇపుడురాగల కుంతలదేశాధీశుండగు ప్రతాపసేనుని యాస్థానమును వర్ణింపుము.

నటి—ఆర్యా! అతని కొక యాస్థానముగలదా! వేశ్యయగు కాంచన
మాలాలోలుండై సర్వమును నావెలయాలికి ధారపోసినవానికి
యాస్థానమేడ? నేను వర్ణించుటేడ? ఈపండితమండలి మొ్రల వాని
నుచ్చరింపందగునా? ఐన నేమనెదరు.

నటు—ఐన వలదు లెమ్మి. ఇచటికే నడురేయి గావచ్చినది. ఇంక
మనము కర్తవ్య మాచరింతము.

నటి—కాంతా! ఇంకను కవి యెవ్వరు?

నటు—ఇంకను కవియెవ్వరైనది యెఱుంగవా? వినుము.


సీ. వరభిషక్ శాస్త్రిను ♦ భవుండు మృత్యు జయ
ధార్మికుం డెవ్వని ♦ తాత తాత?
ఘనకీర్తి సాంద్రుండ ♦ కర్ణజముగ సుబ్బయా
ఖ్యతుండే సుగుణుని ♦ తాత తండ్రి?
శాస్త్ర పురాణముల్ ♦ చదివిన మల్లాభి
ధానుండే మానిసి ♦ తండ్రితండ్రి?
ఘన "వైద్యవేత్తయు ♦ కవిపుంగవుండు" వెంక
టశివుం డెవ్వనికిం ♦ పొసంగు తండ్రి?
గీ॥ అట్టి గూడూరు కోటీశ్వ ♦ రాహ్వయుండు
ధరణి కాంతామతి చరిత్ర ♦ సలసగతిని
నూతనమ్ముగ రచియించె ♦ ఖ్యాతిమీర
పిన్నవాండు కైత జెప్ప ♦ చున్నవాండు

నటి—ఓహో! మన కోటీశ్వరరావా?

నటు—ఔను! ప్రేయసీ! చాలపొద్దయినది పోదమురమ్మి.

నటి—చిత్తము.

[నిష్క్రమింతురు.]



శ్రీ

కాంతామతి

ప్రథమాంకము.

ప్రథమరంగము — కాంచనమాల సౌధము

[ప్రవేశము — కాంచనమాల కొందఱు సఖులు]

(అనుబంధము 1)

నేఁటికి మూఁడు దినములనుండి నా విటుఁడగు "ప్రతాపసేనుఁడు" రత్నమాల యింటికేగుచుండెనని వినియుంటిని ఐననేమిలే ఆతఁడు నేనన్న ప్రాణముల విడుచునుగదా? నేఁడైన రాకయుండునా వచ్చినతోడనే మాకులవృత్తిరీతిగా నాతని నిరాకరించియు బెదరించియు జూచెద ఆప్రతాపసేనుఁడు నాపైగల మోహముచే జీవాత్మైను దినును. చెప్పుదెబ్బలైననుదినును. ఇందుకు సందియములేదు ఆహా మోహమెంత చెడ్డది? ఎట్టిపురుషసింహునినైనను పాదదాసునిగ జేయునుగదా ధనాధిపునినైనను సేవకునిగ జేయునుగదా? ఈ ప్రపంచమున పురుషులన స్త్రీలచేజిక్కిన కీల్బొమ్మలవంటివారు. ఇందులకేమియు సందియములేదు సఖులారా! మీరిప్పుడే నందనోద్యానమునకు జని విరిసిన ప్రసూనముల గొనితెండు ఆలసింపకుడు ప్రతాపసేనుఁడు వచ్చువేళ సమీపించినది ఇకపొండు శీఘ్రముగ దిరిగిరండు.

సఖులు—అమ్మా! పోయెదముగాని బావగారువచ్చిన నెట్లుగా సంచ
రించెదవో? వానికి బుద్ధివచ్చునట్లొనర్పవలయు మేమిదేపోయి
వచ్చెదము.

కాంచ—మంచిది పోయిరండు.

[సఖులునిష్క్రమింతురు.]

గీ. వలపులకు బట్టుకొమ్మ మా ♦ వారకాంత
మాయలకు పుట్టినిల్లు మా ♦ మానినులిల
రోగములకెల్ల మూలంబు ♦ రోషలంబు
యిట్టివమ్మలఁజేపట్టి ♦ మేగగలరె?

మఱియు,

గీ. ధనధుని నిరాకరించెడి ♦ ధనకునైన
సర్వవిద్యలు నేర్చిన ♦ సరసునైన
మూఁడురోజుల మురిపెంపు ♦ ముద్దుజూపి
సర్వమును సున్నజేయదే ♦ సానిపొందు

ఇంక నేజెప్పబనిలేదు మావేశ్యలఁగూర్చియిడిదఅకే అనేకనాటకము లాడుచుండిరి ఐనను మావేశ్యలు బహు మాయలమారులు కపట వేషధారులు అసృతవాదులు వేయేల ? సర్వము లోకులకే దెలియు. ఇంక రూపలావణ్యములన్న మిసమిసలాడెడి మేడిపండువలె పైపసాములచేతను కన్నుసైగలచేతను లేనిపోని వేషభావల చేతను విటులను లోఁబఱచుకొను పరిజ్ఞ సర్వరక్షకుండగు నాభగవంతుడుమా కులమున కొఱకుఁగాను (లోనకుఁజూచి) ఎవ్వరో వచ్చుచున్నట్లున్నది. వసితావసేనుడేనా ఆ! ఆతడే నేనింక కోపదృష్టిదాసవలె నిందు శయనించెద.

(అని నేలపై ముసుగుతో శయనించును)

[ప్రవేశము : [illegible] రాజసేనుడు అలంకృతుడై]

నా [illegible] [illegible], నామనోహారి, కాంచనమాలా [illegible]! [illegible] కాంచనమాలా. కాంచనమాలా [కిటికి జూచి] [illegible]! [illegible] శయ్యపై శయనించియున్నది, కారణమేమయియుండును! నా [illegible] కౌగిలించియిట్లా నర్పియుందునా [దగ్గరబోయి] ప్రియకాంతా కాంచనమాలా

[అంక[illegible] 2]

కాంచ.— ([illegible]) [illegible] నాసౌధమునకు రాగతమేమి? [illegible]

హరితా— కాంచనమాలా! [illegible] [illegible]! నే [illegible] [illegible]!

కాంచ.— [illegible] నాకేమిటి. పొమ్ము. నేటికిమా [illegible] కాంచనమాల నేను కావలసి వచ్చినదా [illegible]. [illegible] [illegible] చేసినది.

హరితా— [illegible]! [illegible]! కాంచనమాలా నేనేమో వింతగ [illegible]?

కాంచ.— [illegible] [illegible] [illegible]. రత్నమాలతో [illegible] వింతగ [illegible]?

హరితా— రత్నమాల [illegible] నే [illegible] ఎవరు [illegible].

కాంచ.— ఎవ్వరో [illegible]? [illegible] [illegible]ములనుండియు రత్నమాలా[illegible] [illegible] [illegible] [illegible]మూసి [illegible] [illegible] చూచుచుంటిని. ఇంక[illegible] [illegible] కావలసినదేమిటే పొమ్ము రత్నమాలయే నీకాంత-

పత్రితా—ప్రాణప్రియా చెప్పెదవినుము. నేటికిమూడుదినములనుం డియు నీకడకు రాకుండుటచే నీకిట్టియూహ కల్గినది. కలిగిన కల్గవచ్చునుగాక. నాగురువుగారు వచ్చియుండుటచే నాకు రా వలనుగాదు, ఇందులకు వేఱుగ నెంచకుము.

కాంచ—రావలనుబడని కార్యమేమిజేయుచుంటిరి.

పత్రితా—కొన్నివిషయములు మాటలాడవలసి ముచ్చటించుచుంటిమి.

కాంచ—ఏమివిషయములంగూర్చి నన్నుగూర్చియేనా

పత్రితా—కాదు. కాదు. రాజ్యాంగమునుగూర్చి ముచ్చటించుచుంటిమి నీవిషయ మచ్చట యేల దేవలయు.

కాంచ—నావిషయమైయేమియు ముచ్చటింపలేనా ఇందసత్యము బల్కితిరి.

పత్రితా—కాదు గాని నీవిట్లుండఁ బాడిగాదు "వివాహ మొనర్చుకొ నుము" అనిపల్కినాఁడు.

కాంచ—అందుల కేమని మీరు బల్కితిరి

పత్రి—నాకు "వివాహమెందుకు" వలదని బల్కితినిఁ

కాంచ—నిజముగ నట్లుబలికితిరా కల్ల. నమ్మజాల.

పత్రి—ప్రేయసీ ఇకను నాయందు నీకు నమ్మకముకల్గలేదుగదా

చ. కలికి! మీగారి నామతిని ♦ గన్గొనవైతివినిన్ను బాసి నే
నిలువగనేర్తునే క్షణము ♦ నిక్కము పెండిలియాడ నింక
గలసియు సర్వసౌఖ్యముల ♦ గాంచెదనా నుడువుచుంటినో
జలజదళాయతాక్షి. వినుమ ♦ సౌఖ్యము స్వర్గము నీవె నాకిలన్.

రమణీమణీ నీకన్న నాకెక్కుడుగల వస్తువు నెందుజూచితిను గాన్పిం పదయ్యె నిన్నుజూడని నిముషమొక యుగముగనుండును. అట్టినిను బాసి నేబ్రతుకఁగలనా?

కాంచ— ఏటికిబల్కెదవు? ఇది నిక్కమా? ఒకటి దెల్పెదవినుము

ఉ. కాముకులైనవారు తమ ♦ కార్యము దీరనయంత దాసినె

మ్మోముకు జూడకుందురను ♦ ముందటిసుద్దులు మేమెఱుంగమే?

ప్రతా—

కామిని, యేలయిట్లనెదు? ♦ కాముకులెల్లరు నట్టివారలా?

స్వామి యెఱుంగు నాకతము ♦ భావమునందున నేను నీయెడన్.

ప్రాణేశ్వరీ నీరూపమే నాకానందము బ్రహ్మానందము బ్రహ్మా

నందము నీకన్న నాకెక్కుడు లోకమున్నెయ్యది ! సర్వకాలసర్వావస్థల

యందును నిన్నుదక్క నన్యస్త్రీని బ్రేమింపను దలంపను నెరుం

గను. ఇకముందు దలంచను ఈమాట నమ్ముము

(తెరలో) మహారాజా! సలామ్

ప్రతా—సేవకా ! రమ్ము

(ప్రవేశము సేవకుడు)

సేవ—మహారాజా! సలామ్

ప్రతా—ఏమిరా విశేషములు?

సేవ—క్యాబీనై మహారాజ్ కిన్నవొచ్చివుండలేక ఓబుఢీబులాతాహై

ప్రతా—నిన్న వచ్చియుండిన దెవ్వరురా! (అని ఆలోచనజేయును)

సేవ—తెల్సింది నై మహారాజ్ మాటాలకిడె పకవ్వోకొ-ఆయానీబుఢీవున

అయాను జమాల్ని అనె వారో

ప్రతా—నాకొఱకై ఇప్పుడు వచ్చువారెవ్వరు? సేవకా! ఎవ్వరు తెలి

యకుండ జెప్పెదవు

సేవ—మాలుంనై క్యా అవ అవి కొండ కొంక క్యాకిఆతానీ అంకు

కల్ ఆయానీ బుఢ్, ఈను ఆయా అబ్ మాలుంహై

ప్రతా—ఓహో! నిన్నవారగు కొంతభట్టుగారా?

సేవ—ఆ ఉణా గురు కొండభట్టు.

కాంచ—సేవకా! గురువైననేను లేవా? యిప్పుడు వచ్చుటకు వల
నుగాదని చెప్పుము పొమ్ము.

సేవ—హైరో తుంకు బులాతునె క్యా మహారాజ్! అతాసి?

పవి్రతా—సేవకా! నేనిదెవచ్చెదనని గురువుగారికడకుఁజని వారికివల్ల,
యునకుగుర్రమునిచ్చి నానిమిత్తముందే యుండునట్లు జేయుము.

సేవ—అచ్ఛా! [తనలో కాంచమాలా హైతో వైసాకరే! అబ్
హం క్యాకస్తా? ముఝకో ప్రాణా ముసళ్ళపండ్ల అబికర్నా హై

[అని నిష్క్రమించును]

పవి్రతా—మనోహర! కొండభట్టుగారు వచ్చియుండిరి నేనిక వారి
దర్శింపఁబోవలెను. సెలవిమ్ము. ఇప్పుడే వచ్చెదను

కాంచ—ఏమి గురువు నాకన్న నెక్కుడగునా?

పవి్రతా—ఎక్కుడైనను గాకున్నను కులగురువుగదా? దర్శింపకుండు
టెట్లు?

కాంచ—నీ విప్పుడు పోవలదు.

పవి్రతా—పోయిననేమి? ఒక్కనిమిషములో వచ్చెదనుగదా ఏమం
దువు?

కాంచ—అట్లయిన నేను రెండుసంగతులఁగోరెద నవియిచ్చెదనని
యానఁబెట్టిపొమ్ము.

పవి్రతా—నీకేవేళనైన నద్దుజెప్పియుంటినా! సర్వవ్యవహారములయం
దును నిన్నే ప్రధానముగానెంచితినే!

కాంచ—అట్లుగాదు. నీగురువెంటఁబోఁగాంచినను వివాహము నంగీకరిం
చకుము నీ వట్లొనర్చితివేని నే ప్రాణపరిత్యాగము జేసికొనియెద

పవి్రతా—[నవ్వుకొని] ఆ వింతమాట అటుల జేయుదును, నియా
జ్ఞమీరువాడనా • నన్ను వదలి వివాహము మేలుజేసికొందును!

కాంచ—రోహిణపతి నీకుగల రాజ్యములోని సర్వాధికారము నా కొసగవలయు.

ప్రతా—అట్లనే యొసంగెద గైకొనుము.

కాంచ—ఇక మాటలతో గాదు క్రియలతో గావలయును.

ప్రతా—ఏమి సేయుమందువు?

కాంచ—నీకేలి యుంగరమివ్వుము.

ప్రతా—ఇదిగో గైకొనుము [ఉం. యిచ్చును]

కాంచ—ఇప్పుడే అయినదా? నీవు నేను రాజును నాయాజ్ఞమీరక నెప్పుడు నడచుకొనవలయును ఇందులకు సమ్మతింతువా.

ప్రతా—ప్రాణప్రియా! నీయాజ్ఞకు మీరుపలుకను నా నీవెట్లొనర్పుమన్న నట్లనే యొనరించెద ఇందుకు సందియము లేదు, నెలవా, నీమనసులో మరిలివచ్చెనె.

కాంచ—నేచెప్పినది మరచెదవా,

ప్రతా—ఏమది,

కాంచ—వివాహము వలదన్న,

ప్రతా—నీయాజ్ఞోల్లంఘనమొనర్చి వివాహమొనర్చుకొందునా, వివాహమొనర్చుకొన్నను ఇంతకన్న నెక్కుడు సౌఖ్యము గలదా,

[ప్రవేశయు సేవకుడు]

సేవ—మహారాజ్! సలామ్

ప్రతా—ఏమిరా! మరల వచ్చితివి?

సేవ—ఏక్ బులా ఆయాహై మహారాజ్!

కాంచ—సేవకా! ఆయన ఎందులకువచ్చినాడు?

సేవ—ఉనకు క్యామాలుం ఆయాతో ఆతా నైహితో నైహీ పికా హాకో బులాలో ఆరామసెస్తా అమూగ ఖజాన క్యాజాతే?

ప్రతా—సేవకా! రమ్మను పొమ్ము. [నిష్క్రమించును]

కాంచ—(ఒకవైపునకు) (నిష్క్రమించును)

సేవ—కాంచన్ మాలా మాటల్కి-యిని ఖజాన అంత ఖరుసుపెట్టి ఘేల్తాహై అబ్ మాలుం ఇంతయింత పెద్దరాజుల్కి-సూచి ఉండాంలేదు మాయమాటల్ సెప్తే మాకితెల్వదు ఏం? అంకుక్యా దక్ రూపీథక్ మాలాకు బడా యికారణముఎందుక-కాంచన్ మాలా ఘోల్కే అయ్యగారికి బుట్టలోపెట్టింది అంకు సాబ్బీమాలుం కాంచన్ మాలా మీదదుమ్మోపడ ఉన్ ఘుర్కు ఆకోజాకో బులానేకా మర్జాతుంరేమై మారాజు యింక ఉండటాడుఏం కాంచన్ మాలాయేసిన ఢంకాపలాన్ రాజుగొంప ఖలాస్.

[నిష్క్రమించును]

ద్వితీయరంగము ప్రతాపసేనుని యాస్థానము.

[ప్రవేశము: ప్రతాపసేనుడు కొండభట్టు]

ప్రతా—ఆచార్యా! ఏలమీకీపట్టుదల మీరెన్ని చెప్పినను నామనమునకెక్కవు ఎందుకిట్లు బోధించెదరు.

కొండ—ప్రతాపసేనా! వేశ్యకాంత నీకు శాశ్వతమా, సరివారివిన్నవగుబాటుగాదా, కులమున కపకీర్తిరాదా, యశంబుపోదా, వివాహంబొనర్చుకొమ్మని నిక్కచ్చిగబల్కుటవాదా, చాలు చాలు నీవెడగులు వివాహంబొనర్చుకొనుము.

[అనుబాధము 3.]

ప్రతా—గురువరా వేశ్యనుంచుకొనుటతప్పు, ఈపుడమిపై నెందరెందఱు వేశ్యాలోలురైయుండలేదు! నీవుసూత్రము వంగనాచివా

చ. తలయును గడ్డమున్ నెసిన ♦ పాపసిరీతిగ నేటకుంటె వి
వలబలమున్న యత్నమున ♦ లావకృత్తి నపించలేనే యా

జలజదళాక్షులన్ గలసి ♦ సౌఖ్యగతిన్ జరియించలేదె నే
బాలతిని కాంచనామణిని ♦ బొంద సుఖించక యోర్వవైతివా
చాలుచాలు యిట్టిప్రసంగములు నాకడ జెప్పకుడు. ఇంక నవీన వాడ
గాను.

కాడ—(తనలో) ఓహో తొండమూర్తి యూసరవిల్లినైనదే. నేను నీతులుజెప్ప నన్నే నిరాకరించు చున్నవాడు. ఇంక నితరులు దెల్పినసీతడు వినునా [ప్రి] ప్రతాపసేనా శాంతించుము:
ఇంకకనొంటిదెల్పద మనమున యోజించుకొనుము

ఆ. వారకాంతఁగూడ ♦ వైభవంబేని
దలచుచుంటివీవు ♦ ధరణిలోన
దుర్యశంబు గల్గు ♦ నోయని యోచన
బాడమదయ్య నీకు ♦ బుద్ధిలోన.

ప్రతా—అయ్యా, వినుడు. ఆకాంచనమాల మాలయే నాకు దేవాక్షరంబు; దానియాజ్ఞయే నాకు జీవనము గాన దానియనుమతిలేక వివాహంబొనర్చుకొనజాలను క్షమింపుడు.

కాడ—ఓయిఁ పిచ్చివాడా, వేశ్యమాటవిని వివాహంబొనర్చుకొనని వెర్రివాడీలోకమునగలడా, వివాహం మొనర్చుకొనినగదా, పుత్రపౌత్రాదులు గల్గుట ! దానివలనగదా వంశాభివృద్ధి దానివలననేగదా సర్వసౌఖ్యములు ! దానివలనగదాయశశ్చంద్రిక నలుదిక్కులం బ్రకాశించుట ! నీసరిరాజులువిన్న నీయెడ గౌరవముండునా ! ప్రజలకు ప్రభుభక్తియుండునా ! జన్మంబునకు మానాభిమానంబులుండవలదా కీర్త్యపకీర్తులు దలంచవలదా?

ప్రతా—గురువరా,

ఉ. మానముపోవుగాక యాభి ♦ మానధనంబడుగంటుగాక, నా
ప్రాణముపోవుగాక-మరి ♦ ప్రాభవమంతయు పీడగాక నా

భానుడు లోప్రకాశహీనుఁ డౌనఁటు ◆ నేఁడిపుడు బాసుగాక నా
మానినిఁ బొందిపిమ్మట నుకే మాట నసత్యము సేయుఁ జేసికా.

కావున కాంచనమాలతో నేనిక వివాహమాడనని శపథమొనర్చి నాఁడ. అట్టివాఁడ నేనట్లుగా వివాహమాడఁగనా, మఱియు, కాంచనమాల యెట్లుజెప్పిన యట్లువినవలసియున్నది కాని అన్యథాచరింప వలను బడదు. నాయుపాధ్యాయుఁడు నన్ను వివాహమాడుమని మీఁదు నిర్బధించకుడు.

కౌండ—పవిత్రాపసేనా, మీరెఱుంగక జరించెదవా పిన్నపెద్దలని యెఱుంగక సంచరించువారికి గౌరవముండునా, గురువృద్ధుల యాజ్ఞఁగూడ నిరాకరించెదవా, నీమేలుకోరియై యింతగ చెప్పుచుంటినిగాని, వినకున్న నెవరుచెప్పెదరు, నీకన్నతనానిపుత్రే వేశ్యాలోలురై నిలుకడలేకయుఁ గులాచారములేకయు తిరుగు సన్యాసులై జెడలాడుచుండిరి. కామాంధకారముల కన్నుల గప్పుటచే నేమియుందెలియక వెంకామతవారీతు లోనై పలుకుచుంటివి. ఇప్పటికైనను చెడి చెప్పుకొనకుము. కులగౌరవము నిల్పుకొనుము, పవిత్రాపసేనా, ఈనావాక్యము వినుము.

ఉ.॥ ఎవ్వఁడుమీఁదెఱుంగక యం◆ ధేచ్ఛుఁడనై చరించునో
నవ్వుల వంశహాని నపర ◆ హాని యసంగినవాని పుట్టుఁగా
నవ్వడ గన్నతస్కరుఁడు ◆ న[illegible] జగంబునన్
నవ్వఁగఁబాలుఁ గౌరవము ◆ నాఱుక బోలుచు నింపాలునే,,

అను యార్యోక్తి వినుము సుమారు మాయి నోయి.

పవిత్రా—ఆచార్యా, మీరన్నట్టుల వినఁజాల.

కౌండ—గురువృద్ధుల నాయుపాధ్యాయుని మాటవినవా.

పవిత్రా—గురువరా, ఇంకాల కేమిసేయుదు నెవరు : నాకాంచనమాల నుపీడఁజాల.

కొండ—పోనీ. వీడకున్ననుసరియె, వివాహమొనర్చుకొని పిమ్మట వేశ్యనుంచుకొనుము.

ప్ర—ఆట్లైన నంగీకరించెద.

కొండ—మంచిది. కానీ సంతోషమైనది.

ప్ర—కాని, వివాహమునకు మాత్రము నేనురాను.

కొండ—నీవురాకున్న యింక వివాహమెవ్వరికొనర్పవలయు?

ప్ర—ఈఖడ్గము నకు.

కొండ—ఇట్లొనర్చిన జగము మెచ్చునా!

ప్ర—మెచ్చిననేమి, మెచ్చకున్ననేమి, నాకుఁ దడవగుచున్నది. ఇదె వెళ్ళెద. (అని పోఁబోవ కొండభట్టు అడ్డగించి)

కొండ—వత్సా! ప్రతాపసేనా. ఏమిజెప్పితివి.

ప్ర—చెప్పినదియేమి సర్వమున కీఖడ్గమే,

కొండ—మంచిది. అట్లనేయొనర్చెద.

ప్ర—ఆచార్యా, మీరాగమనమునకుం ముంతిరిచే ఖడ్గమును బంపెద. (నిష్క్రమించుచు.)

కొండ—ఔరా, ఏమీ వేశ్యలమాయ? ఎన్నియు నెఱుంగని యీ ప్రతాపసేనుని మెతకామాంతురునిగ జేసెను. ఔను స్త్రీలవలన గదా లోకమంతయు మోసపోవుటలు అంచువారాంగనయన్న వేఱుగ జెప్పనలయునా?

గీ. దర్శనముఁ జేయు నెవ్వాని • చిత్తరిల్లు
స్పర్శనమున ధనపదల్ • సమసిపోవు
గాన వేశ్యలతోఁ బొందు • మానుడనుచు
వేదమంటిరి యువకుల • వేయిగతుల.

ఆర్యులారా, వేశ్యలన్న గుర్తెఱింగి సంచరింపుఁడు. ధనతను మదాంధతచే బ్రతికిగకుఁడు!

(నిష్క్రమించును. యవనికజారును.)

తృతీయరంగము—కాంచనమాల సౌధము.

(ప్రవేశము. ప్రతాపసేనుడు ఆసీనుడై) (కాంచనమాల)

కాంచ—ప్రాణేశ్వరా, నమ్మించి మోసముఁ జేసితివే?

ప్ర—నీకేమియు లోటులేదు. భీతి జెందకుము. ప్రేయసీ, నాకు నీయెడఁగల సంతసమునకు మితిలేకయుండునుగదా, లభించిన వారాంగనల పొందే లభించవలెను.

కాంచ—ప్రాణేశ్వరా నేడు నృత్యగానములచే కొంతకాలము గడుపుదునా?

ప్ర—నీయిష్టమగునట్లొనర్పుము.

కాంచ—రత్నమాలా, ఏమిచేయుచుంటివి.

[తెరలో] ఏమియు లేదు.

కాంచ—మీరెల్లరు నలంకృతులై తీవ్రముగరండు.

[ప్రవేశము. కొందరువేశ్యలు అలంకృతులై ఇరువైపులనుండి.]

కాంచ—సఖులారా, నేడు మీబావగారానందించునట్లు నృత్యగానాదు లొనర్పవలయు.

వేశ్య—(అట్లుఁజేయుచు) (అనుబంధము 4)

ప్ర—(సంతసమున)

చ. కలికిమిటారి, వహ్వారి, నీ ♦ కాటపు నాటలపాటల సుధల్ జిలికితొ, తద్రసంబునకు ♦ శేముషి సంతసమగ్నదేలె ని య్యెలఁగల మోదులంజివురు ♦ లెట్టువహించెనో జూడుమీ సభా స్థలి జనులెల్ల, ఆశిలల ♦ చందముఁగనుపట్టిరిత్తరిన్.

(దగ్గరకుఁ జేర్చుకొని ముద్దిడుకొని) ప్రియకాంతా, నిక్కముగ నీవమరలోకమున దేవవేశ్యవై జన్మవవసించినదానవు. నాపూర్వపుణ్యావయః పరిపాకముచే, నన్నుద్ధరించ నీలోకమునఁ జన్మించితివి. ఆహా, నేనెంతకృతార్థుఁడ. ఎంతధన్యుఁడ. ఎంతపుణ్యుఁడ. నాకుజనించుచున్న

యానందమునకు నీవుగదా, మాలబహుప్రియా. నాయానందమును భరింపజాలం. సఖులారా. మీరింక పొండు. మీకువలయు పారితోషికము లొసంగెద లెండు

(వేశ్యలు క్రమముగా నృత్యము జేయుచునే నిష్క్రమింతురు.)

కాంచ—ప్రాణప్రియా, [నృత్యగీతాదులేమైన రుచించినవా]

ప్ర—రుచించినవా యనిబల్కనేల, రుచించుటయుగాదు. అందలి రసమును గ్రోలితిని. ద్రాక్షాఫలరందేక్షుకండశర్కరలకన్నఁ నెక్కుడు రుచ్యమై మనమున కానంద మొసగెను గాని యింక మనము లోపలికి పోవుదము రమ్ము. (నిష్క్రమింతురు.)

(ప్రవేశము. సేవకుడు కాంతామతి చిత్రపటములతో)

మహారాజ్. అందర్ కు ఆనాఁ

(తెరలో) ఎవడురా, అచటనేయుండుము!

(ప్రవేశము కాంచనమాల.)

ఓరీ. నీకేమియు పనిపాటలు లేవా? ఏమివచ్చితివి. శీఘ్రముగ దెల్పుము.

సేవ—అరె మహారాజ్ కు బులాన్, జా. తుంకు బులాతునీ.

కాంచ—ఓరీ, మీరాజెవరో ఎరుంగుదువా, నేనే.

సేవ—కాంతామతి అమ్మోరుడు ఆయుంకనే బోల్. జా.

కాంచ—సేవకా, కాంతామతి యెవ్వరు. అచిత్రపట మామెదేనా? ఏది చూతము

సేవ—మహారాజ్ జోరు. మాలుంనిక్యా. (తనలో) తుమారా మామే మాటి ఫడేలేన్. ఏదెఖో అమ్మాండ్ (అని చిత్రపటమిచ్చును)

కాంచ—ఆహా, ఏమి యీమె యందచందములు భువనమోహిని యనసీమెకే చెల్లును ఈశేఁడు యీమె సుందరవదనారవిందముఁ దిలక్కించిన ఇక నాపై భ్రాంతిపడునా, అక్కటా

నాగతియెట్యది. సేవకా, నేను వెళ్ళెదనుతే పొమ్ము.

సేవ—ఎక్కడపోవాలమేం. జాకోంగాల్ బ. సైతో అందరుకూమై జాతా.

కాంచ—సేవకా, నీవిచ్చట నేయుండుము. (పటముజూచి) ఔరా, ఏమి యీయామె యాకృతి ఈపటము నిన్నే గైకొని యాతసుండిజూపిన నాకు శుభముగల్గును ఈపటమునందుగల కాంతామతి నేత్రమునకు సున్నపుచుక్కనిడి వికారపిసగం జేసి చూపి " ఆడక యాడక నంధురాలినిం పెండ్లియాడితివా" యనుచు హేళనం జేసెదగాక.

(నిష్క్రమించి ప్రతాపసేనునితో ప్రవేశము)

ప్ర—ఔరా, గురుడెంత క్రూరచిత్తుడు,

గీ. వలదు వలదన్న కృతిగ్రిగు ♦ వాక్యములను
నాడి, యిటుచేసె గురుడిదే ♦ యంధురాలి
యేమిజేసిన గసిదీను ♦ నిప్పుడకని
క్రూరచిత్తుండు. మూర్ఖుడు ♦ గురుడు వాండు.

ప్రియకాంతా, వాని నేమి చేయుమనెదవు, వలదన్న బలిమిని పెండిలిజేసినాడు. చేసెనుపో. అంధురాలినా జేయుట. ఈ యంధురాలిని గురువును ఏమిచేయుమనెదవు,

కాంచ—ఏమియు వలదులెండు, శాంతించుడు.

ప్ర—శాంతి, ఇంకేక్కడి దా శాంతి.

కాంచ—పోనిండు. కాంతామతి రాచబిడ్డయగుటచే నామెను గౌరవముగ కారాగృహమందుంచుడు. గురువగు కొండభట్టునకు ముండనము గావించి ఖరముపై నెక్కించి యుత్సవముం జేసి దేశభ్రష్టునిగ జేయుడు.

ప్రితా—మంచిది సేవకా! నీవు సత్వరముజని కాంతామతిని కారాగృహమందుంచుము. గురువును దేశభ్రష్టునిగఁ జేయుము? పొమ్ము.

సేవ—మహారాజ్! మాకీ చెప్పిందిలేదు.

కాంచ— ఏమి తెలియదా! కాంతామతిని మొదట కొట్లో బెట్టమని చెప్పినారు, పిమ్మట గురువుకు తల గొరిగించి గాడిదపై నెక్కించి యూరేగించి వెళ్ళగొట్టుమని చెప్పినారు. ఇప్పుడు తెలిసినదా!


సేవ—ఆ. [తలయూపుచు] మాకీయిప్పుడు తెలుస్తాదియేం. ముందుండది ముసళ్ళపండ్గ అబిక్యా హై. మహారాజ్! క్యాహుకుం?


ప్రితా—ఏమిరా! కాంచనమాల చెప్పియుండలేదా! అట్లే యొనర్చుము.

(అని యిరువురు లోనకుఁ బోవుదురు.)

సేవ— కాంతామతి అమ్మోర్కి భోత్ కష్టంఅయా. హాయ్. అల్లా! కాంచన్‌మాల సైతాన్ కాసీ ఆయారే? మహారాజ్ హుకుం సెయ్యాల వొడ్డు. మల్లీ మేం కాంచన్‌మాలా మాటలికి-యిని పెళ్ళాంగడ్డికిఅంటా సెప్తాము. కాంతామతి అమ్మోర్కు దుకాల్కిందిమట్కి వస్తుందియేం కంచిని మాధర్ ఛోద్ ఛోక్రా,

[నిష్క్రమించును యవనికజారును.]





శ్రీరస్తు,

కాంతామతి

ద్వితీయాంకము.

ప్రథమరంగము — కారాగృహము,

[ప్రవేశము — కాంతామతి కారాగృహములో]

[అనుబంధము. 5.]

హా! దైవమా! నేనేమి యపరాధ మొనర్చితిని? నన్నిట్టి కారాగృహమందు నిర్బంధింప నేల! పరిణయమైనదాది నేటివఱకును నామోమైన జూడలేదే? పోనిమ్ము. నాథా! నేనపరాధినైన పుట్టినింటికిఁ బంపరాదా! లేకున్న నెందైన వేఱుగ నుంచరాదా. తా మొనర్చు కార్యముల కేమైన నడ్డుకొంటినా, వేశ్యాలోలురై, అగ్నిసాక్షిగ వివాహమాడిన నన్నుఁ గన్నులనైనఁ జూడక నిష్కారణముగ కఠిన శిక్ష విధించిరే, అయ్యో నేనెంత పాపురాలను, ఓ కాంచనమాలా! నీవెంత పూజ్యురాలవు, నీకైన నాయెడ దయరాదా, అయ్యో! ప్రాణకాంతుఁడే యిట్టి ఘోర కార్యమునకుఁ బాల్పడ వేశ్యాంగనవగు నీకు మాత్రమేల కనికరము గల్గును, అక్కటా పూజ్యుఁడును, పితృసమానుఁడును, కుల గురువును నగు కొండభట్టుగారికి. కూడ

నట్టి చెట్ట సంభవించినది, అయ్యో: నాగ్రహచారమా,

సీ. వెలకాంత నటుగూడ ♦ కులకాంతనిటుపిత
యశముగ దోచెనా, ♦ వసుమతీశ !
కులగౌరవంబెల్ల ♦ బలచనౌ నాచని
మనిలోకులంపవా, ♦ మనుజనాథ !
సాటివారలు విన్న ♦ జారజాతురటంచు
దంపోయకుంటివా, ♦ ధన్యమూర్తి !
బంధుమిత్రులతోమాట ♦ పాటించనైతి వ
య్యదిగాక తప్పుగా ♦ నరసితయ్య !

గీ. ఏమియపరాధ మొనరించి ♦ తిప్పుడేను
మదికి సంతైనగ దోచ దో ♦ మాన్యచరిత,
తప్పులున్నను మన్నించ ♦ దగును నన్ను
రక్షణముజేయ వేడెద ♦ రాజమౌళి,

అయ్యో! కొరనోములు నోచి యెరుకుడు ఫలమా రమ్మన్న వచ్చునా, నాయంటిపాపురాలు బ్రతికి బట్టినంటికి మెట్టినింటికిని నపయశము దెచ్చుటకన్న జచ్చుటమేలుగదా. హా, ప్రాణప్రియా, ప్రతాపసేనరాజేంద్రా, నన్నీలాగుట్లు నిర్బాధించెదవు, నాకడ నీరమున్న మీఖడ్గముచే దునుమరాదా, మీకు సౌఖ్యమును, నాకు స్వర్గమును గల్గుగాదా,

[ప్రవేశము, సేవకుడు.]

అమ్మోన్డ్ జాత్ రోతే, హైతో క్యాకర్లా ఉమారాజ్ హుకుం. అమ్మా, క్యాకరై. కైకు రోతే రోనాకో, ఇదిఖాచారం

కాంతా— సేవకా, నే నేమి యపరాధమొనరించితిని, అన్నా. నీవా కాంచనమాల కడకేగి యిట్లుచెప్పుము. "అమ్మా కాంచనమాలా, నామొద దయయుంచి ప్రాణేశ్వరునకు జెప్పి నానిర్బంధమును దోచముగ గావింపుము తల్లి, నీకునేను సేవ

కావృత్తి జేసెద నీమేలు మఱవజాల. నాయాభరణము లన్నియు నొసంగెద” నని దెల్పుము. పిమ్మట ఆమె దయ యెట్లుండునో,

సేవ—అమ్మా, వైసాబోలేతో మహరాజ్ ఫిర్ క్యా దండన సెప్తాడో, మైజాతానీ సలాంకర్త.

కాంతా—అన్నా, నీకీచంద్రహార మొసంగెద, మహారాజు వినకుండగ రహస్యముగ నాకాంచనమాలతో “మిగుల దుఃఖించుచు నిట్లు బల్కుమనె” నని నుడువుమా. తండ్రీ, నీకుపకార మొనరించెద

సేవ—ఓమాధర్ బోద్ కంచన్ భీ ఒబాతాసుంతా. సునో, ఫిర్ మహరాజ్ బోల్తానీ, పిచ్చిఅమ్మా, ఎక్కడమాదల్ సెప్తావుమ కాంచన్‌మాలాఅంటె నికీ తెల్వదు కొంపల్ కొంపల్ మింగియేస్తాది.

కాంతా—అన్నా, అయిన బోయిరమ్మా. నాప్రాప్తమెట్లుండునో, యిదిగో, చంద్రహారము గైకొనుము. [అని యిచ్చును]

సేవ—[హారముఁదీసికొని] అచ్ఛాజాతేహేఁ అమ్మా, (పోవుచు) మంచి హారం మాకీ చిక్కిందిఅంటే ఇట్లానిక్హాంఁ మాకీ లేక్ పోతే పదిహూపాల్ జీతంమీద పెళ్ళామిక్క బిడ్డల్‌కి ఎట్లాబతికిచ్చాల మల్లీమేం. [నిష్క్రమించును.]

కాంతా—అయ్యో, దైవమా, తుదకు నాగతి యెట్లయినది. నాప్రాణకాంతునిఁ గనులారఁగని యెఱుంగకుండగనే యిన్నియగచాట్లఁ బెట్టితివా, హా! నే నెంతపాపురాలను.

సీ. పతిరూపమును జూచి ♦ యతిసముదంబుతో
నుండెడి భాగ్యంబు ♦ కాదదయ్యొ
కాంతు సేవలొనర్చి ♦ ఘనయశంబు దెడి
పున్నెము నాకిక ♦ పుట్టదయ్యొ

నాథుని చెంగట ♦ నాముచ్చటల్ జూడఁ
గోరిన కోర్కెచే ♦ కూడదయ్యె
ప్రియుని ముఖముఁ జూచి ♦ ప్రీతి పొంగఁ జాలు
నంత యదృష్టంబు ♦ నమరదయ్యె

గీ. అక్కటా! యెట్టి పాపినో ♦ యిక్క [illegible]ల
బొందుచుంటిని కారాగృ ♦ హంబునందు
మిమ్మనగ నేలనయ్యా! నా ♦ యున్నదేవ
రిల్లు నాన్నోట నాసెన ♦ [illegible].

అక్కటా! కాలమా! ఎట్టిమార్పులఁ జేసితివి. [illegible] చేసి సఖీజనంబుల గలసి సంతసముగ నుండు నే నీ కారాగృహంబునఁ బడి నిద్రాహారంబులు లేక దుఃఖించవలసెనే! హా నాథా!

(మూర్ఛిల్లును. యవనిక జారును.)

ద్వితీయరంగము:— కాంచనమాల సౌధము.

(ప్రవేశము — కాంచనమాల, ప్రతాపసేనుఁడు నయనించి)

(అనుబంధము ().)

కాంచ— ప్రతాపసేనుఁడు [illegible] నాయొద్ద నున్నాఁడు. ఈరాజ్యమునందుఁ దరుణులు [illegible] వేవేల. సర్వ వ్యవహారములఁ [illegible] బొంది యీతని నొక సన్యాసిఁ జేసి [illegible] నాకేమి కొరంత! ఈతని ధనమంతయు లాగి [illegible] ముచే నా సంతతి వారు [illegible] వెళ్ళఁగొట్టినవాఁడవు గను. ఆహా! [illegible] చేసెకదా!

చ. విటుల గృహంబు [illegible] ♦ వేయి [illegible] వేషభాషలం
కటులను జేసి [illegible] ♦ [illegible] సర్వము

జటికలొలాగి నిర్ధనికు • నిందగ జేసియు దుత్తయొక్కటిచ్
దిటవుగఁ జేతికిచ్చిమరి • ద్రిప్పటజూడరె! వేశ్యకాంతలు.

వేశ్యకాంతలఁగూడి బాగుపడిన వాఁ డీలోకములోనెవ్వడుండెను? మాన్యములమ్మియు, అగ్రహారమ లమ్మియు, రాజ్యము లమ్మియు, గృహములమ్మియు, వెలకాంతలకుఁ బెట్టి యొంద రెందఱు సన్యాసులు గాలేదు!

(ప్రవేశము:—సేవకుఁడు)

కీర్తన.

"దోసుకునేదానా—నీకీదోసంలేదేదొంగదాన!
దైవకటాచ్ఛం తర్లిపోతాది-ధంచునామీదశాన"

మహారాజ్! యెక్కడఉంది? (మీాదికి హాస్యముగబోవును)

కాంచ—ఓరీ! ఏమిమూాడినది? ఇట్లుపైబడజొచ్చెదవు!

సేవ—నైలే బోలో.

కాంచ—ఓరీ! రాజుతో నిప్పుడేమి పనిగల్గినది!

సేవ—సునో కాంతామతి అమ్మోడ్ భోత్ కష్టంలోవుంది జైల్ మె రోతేహై. నీకీప్రార్థించి "జైల్కనాకీ యిడిపిచ్చు అమ్మా! నీకీ కాల్కి మొక్కుతా" అని యేడుస్తావుంది, మహారాజుకి జల్దిబోలోజి, పాపం.

కాంచ—కాంతామతి తన ప్రాణేశ్వరునకుఁ జెప్పి తనకారాగృహవాసముఁ దప్పించుమనిప్రార్థించి నమస్కరించినదా! కల్ల. నమ్మజాల.

సేవ—నైఅమ్మా అంతానహై. నీతోడునువ్వుత్తోడు, బోలు జా, రోతే అమ్మా!

కాంచ—సేవకా! నేనిదివఱకే ఆయనకు జెప్పియుంటిని. నామాట వినడయ్యె. నేనేమిచేయుదును! అనేకవిధములు బ్రతిమాలి గూడ జెప్పితిని.

సేవ—తుమారే బాతా సుంతాని? నంగనాచిమర్యా! బోలోజా.

కాంచ—ఐన మరలఁజెప్పెద, సవివ్వనిసే యుండుము.

సేవ—అచ్ఛా. జావ్. (ఒకపంచకేగి నిలిచియుండును)

కాంచ—(ప్రతాపసేనునిలేపి) ప్రాణేశ్వరా! వింటిరా? దుర్మార్గురాలగు కాంతామతి మిమ్ములనునన్నునుమిగుఁ నాడిపోయుచున్నదట. మీరు భార్యయగుటచే మిమ్మాడిపోసిన పోయుగాక. నన్నేల నాడిపోయునలయు? నాకును దానికిని యేమిసంబంధమున్నదని? నీభార్యచేఁ దిట్టించుటకా నన్ను జేరదీసితివి? హా? ప్రాణేశ్వరా! నేనిక జీవించజాల. ఎందైన దుమికి ప్రాణములఁ బాయుదాన. నాకిక సెలవొసంగుడు. (అని యేడ్చుచు) నాధా! ఇంక నన్నువీడి నీభార్యనే గూడియుండుము. నాకును నీకును నేటితో ఋణము దీరినది.

ప్రతా—ప్రియకాంతా! దుఃఖింపకుము. (కంటినీరుదుడుచుచు) ఐన దాని నిప్పుడేమి సేయుమందువు?

కాంచ—[కోపముతో) ఏమిచేసెదరో నేనెరుంగను. కనికరించి కామించినను సరే, లేక కాననమ్మున కాలబెట్టినను సరే. ఇంక నన్నడుగకుడు. (పెడముఖముఁ బెట్టును.)

ప్రతా—ప్రేయసీ! ఇదంతయు నీకెవ్వరు దెల్పిరి!

కాంచ—ఎవ్వరో యననేల! సేవకుడే! ఇందెయున్నవాఁడు. వలయు నేని సర్వము బల్కించెద, పిలతునా! వాని.

ప్రతా—నిజముఁదెలసికొందము రమ్ము

కాంచ—వినుడు మీరేమియుమాటాడవలదు. సర్వము వానిచే నేనే జెప్పించెద. మీరు మారుబల్కిన కార్యముచెడును, మీరెడలగలభీతిచే నాతఁడు తారుమారుగాగలడు. మీరూరకొనవలయు. ఇందుల కంగీకరించెదరా!

పరితా— అంగీకరించకేమి. నీవంటివాడు మీకుఁగునా!

కాంచ— అట్లైనఁ రంభ. (ఇకస్త్రీలు వెడలిపోవుదురు)

కాంచ— సేవకా! ఇటురమ్ము! కాంతామతి కారాగృహమందుండి యెప్పుడులేదా!

సేవ— నిజం. నిజం.

కాంచ— నీవునాతోడఁ జెప్పిన మాట కల్ల అయిన పల్కెదవా లేదా! సత్యముఁ జెప్పుము.

సేవ— నా కీ అబద్ధం సెప్పాలంటె పాణంమీద వచ్చింది యేం.

కాంచ— పరమేశ్వరా! ఏ ల్పిక మువింటి గదా! పైనమీాయిష్టము.

పరితా— సేవకా! అది నిజమా!

కాంచ— (పరితాపసేనుడు చూడకుండ నోయిచెప్పుమని సేవకునకుసైగ జేయును)

సేవ— ఓబాతా సొబ్బి సప్పు మహారాజ్. మాడగడ్డముతోడు.

పరితా— అట్లయిన యీ పాపాత్మురాలిని యరణ్యములపాలు జేసిరమ్ము పోయిరమ్ము. పరమేశ్వరా! రమ్ము (అని లోనికి బోవుచు)

కాంచ— (పోవుచు) ఇప్పటికి నా కోర్కె దీరినది. ఇంతవరకును తన భార్యమీాఁద జూపిన యనేక ఇష్టములు జరించుచున్నాఁడు నిజముగ నితఁడు భార్యమీాఁద జూపియున్న చోనన్ను గౌరవించునా! అందుల కేనన్నిట్టి పన్నుగడ బన్నినది. నేన తని హృదయక్షేత్రమున మాయావిత్తు నాటుచునేయుంటిని. నేనాటిన బీజమెల్ల యంకురించి వృద్ధిఁబొందుచునే యున్నది. ఇదియు చక్కగవృద్ధిఁ బొందినది. స్త్రీల పన్నుగములు దెలియ నెవ్వరితరంబు. అరచేతి వైకుంఠముఁ జూపుచుండుగరో,

(ఇప్పుడు పోవుచును లోపలికిఁబోవును)

సేవ—హాయ్. హాయ్. యీతమాషాలు సేసి మసిపూసి పోయింది. రాజు అచ్ఛాఅద్మిహైఁకి వైసా ఖత్రె. మాదిక్ చోద్ దేకంచిని కైసాబోలేతో వైసా సుంతె. వున్ క్యాకర్కే బిరాజీ. అబి క్యాహై? ముందువుంది ముసళ్ళపండుగ. (నిష్క్రమించును.)

తృతీయరంగము—అడవి.

[ప్రవేశము—కాంతామణి, సేవకుండు]

(అనుబంధము 7)

అయ్యో, తుట్టతుదకు నాంతి గొట్టులయ్యె? నాకిట్టి చెట్టపాటు సంభవించునని కలనైనం దలంపనే. మహారాజకులసంజాతనై రాజాధిరాజ సార్వభౌముఁడగు ప్రతాపసేన రాజేంద్రునకు రాణినై రాణివాసముండుటకు మారు వనవాసమాయెనే? హా, హతవిధీ, హా ప్రాణకాంతా! ప్రతాపసేన రాజేంద్రా!

సీ. వేశ్యమాయకుఁజిక్కి ♦ విటకాఁడు ప్రియుఁడౌను
బుద్ధిమీకేలఁగాఁ ♦ బుట్టెనయ్య!
పుట్టెఁ బోఁగురుమాట ♦ పట్టెనని యు మీర
లరయ కేటికిఁ బెండ్లి ♦ యాడిరయ్య!
పెండ్లియాడినదాది ♦ ప్రేమ నన్ జూడక
నెడబాసియుంట మీ ♦ కేలనయ్య!
యెడబాసిననుసరే ♦ పడరానిపాట్లకై
వనభూములకుఁ బోవ ♦ బాడియయ్య!
గీ. పాడియైనను హర్షమే ♦ భాగధేయ
నింద మీకిది తగదని ♦ గనుమంటి
వేశ్యమాటల వినవల ♦ దంటి నేల?
మీకరాసిసి తలఁచుము ♦ మేలునాథ.

హా, దైవమా, నాకిక వాని సుందరవదనారవిందము జూచు భాగ్యమబ్బునా ? అదియే కల్ల.
సేవ—అమ్మా, రోనాకో. కైకు రోతే. కాంచన్‌మాలసైతాన్ వైసాకరె తుమా సాహెబ్ కు అల్లా వెసాలిఖే. క్యాకరై?

[ప్రవేశము—ఉత్తమశీలుఁడు ఒక వైపున]

ఈమె యెవరైయుండును? ఈమె రూపలావణ్యముఁ జూడ మహారాట్కుల సంజాతవలెఁ గన్పడుచున్నది. ఐన వీటనుండిన వీని నడిగి తెలిసికొనియెద. (సేవకుని సైగచేసి పిలిచి చెవిలో నేమొ జెప్పును.)
సేవ—ఓ మాటల్ కాం పనికిరావు. లచ్చుల్ లచ్చుల్ గావాలా.
ఉత్త—సేవకా, నీకు ధనాపేక్ష గలవేని యిచ్చెనే యుసంగెద. ఎంత ధనమిమ్మనెదవు ?
సేవ—(చేతివ్రేళ్ళుఁ జూపుచు) లచ్చుల్ లచ్చుల్ బోలేసి!
ఉత్త—అట్లుగాదు. ఒక లక్ష నిచ్చెద.
సేవ—హైతో జల్దీదేవ్ జాతుంమై.
ఉత్త—ఐన రమ్ము, ద్రవ్యమిచ్చెద.
సేవ—జాంగి చెలో. (నిష్క్రమింతురు.)
కాంతా—హా! దైవమా! వీరలేదియో రహస్యాలోచనఁ జేసినారు. వీరియాలోచనచే నాకేమియు ముప్పు గల్గదుగదా?

[పునఃప్రవేశము. ఉత్తమశీలుఁడు, సేవకుఁడు.]

సేవ—అమ్మా! ఈన మహారాజ్. యీస యింటికి యెల్లిపో?
కాంతా—అయ్యో! సేవకా! నట్టింట పుట్టి యుంచినట్లు నన్ని యువకుని కౌఁగిలించితివా? ఇఁక నాగతియేమి?
సేవ—ఫర్వానై ఫర్వానై. రోనాకో (ఉత్తమశీలునితో) మహారాజ్ పిరారాశిర్మె రఘూజాతా (పెట్టెనెత్తుకొని) తల్లిబిడ్డమల్లె సూడాలమల్లీ జాతుం (పోవుచు తనలో) మహారాజ్ భోత్ పైసా

దియ్యా, బడాసంతోషంఆయా, [నిష్క్రమించును]

ఉత్త—కాంతా! రమ్ము. నా గృహమునకుఁ బోవుదము.

కాంత—అన్నా! నీగృహంబున కేలరావలెను?

ఉత్త—లక్షరూప్యంబులిచ్చి నిన్ను కొనకొంటిఁగదా!

కాంత—[తనలో] కటా! ఎంతఘోరము జరిగినది. ఓరీ! దుర్మార్గ సేవకా! ఎంతకార్యమొనర్చితివిరా, [పైకి] అన్నా, ఇట్టికార్యంబు గోరక నీమార్గమున నీవుబొమ్ము.

ఉత్త—ఏమి, ద్రవ్యమిచ్చి నిన్నుంగొని నాదానిని నేనుబోవలెనా? ఎక్కడికిఁబోయెదవు, [అనిపట్టుకొని బోవును]

[అనుబంధము ౮]

కాంత—[తప్పించుకొని]

గీ. పరునికాంతను గోరుట ♦ పాపమనుచు
నెఱుఁగవా, మూర్ఖ, యిదినీకు ♦ పరువుగాదు
నీదుభార్యను, నైద్రోడ్ల ♦ నెగడిపరులు
బట్టనెంచిన హితమౌనె, ♦ పాపి, చెనటి,

ఉత్త—లోకమోహినీ,

సీ. మానినీమణి, మోవి ♦ మధురసం బానిన
బాలికాంసము వేరు ♦ ద్రావవలెనె,
చంచలాక్షిరో, నీను ♦ చన్గవఁ బట్టిన
హేమగిరుల్ వేరె ♦ వెదుకవలెన,
ముద్దుగుమ్మ, నీ ♦ ముఖమండలముఁజూడ
చంద్రుచెన్నెంగాన ♦ నుండవలెనె,
కలికిరో, నీమేని ♦ కాంతుంగనుంగొన్న,
కాంచన తలను ♦ గాంచవలెనె;

గీ. అంబుజాక్షిరో, నీయురూరు ♦ కాండములను
జూడ నారంభ రుచులు ♦ జూడవలెనె,
కుందరదన, మీరదటనున్నం ♦ గూడియుండు
సౌఖ్యమును మించునదె స్వర్గ ♦ సౌఖ్యమైన.

తరుణీ, ఇంక జాగొనరించక నావసోత్కృష్టము దీర్పుము. [కొట్టుకొన బోవును]

కాంతా—[తనలో] అయ్యో, దైవమా, ఇంక నేనేమిసేయుదును, నీవుకామాతురుండవై నన్నిట్టు సాహసించెనే, [పై] అన్నా, నామనవిని వినుము, పరకామినిం గోరుట పాతకంబుకాదా, మరి యురక్తమాంసభూయిష్ఠంబగు నీతనువును వివిధంబుల గౌరవ వస్తుసమితితో సరిపోల్చి వర్ణించెదవు, బుద్ధిమంతుడవగు నీకిది చెల్లునా, నేనొకటి చెప్పెదవినుమా.

సీ. బంగరు కలశముల్ ♦ పాలిండ్లటనియందురు
దుర్మాంసయుక్తమైన ♦ తుచ్ఛకావె,
సగిసిజాతములు లో ♦ చనములటందురు
పుసిగారు మంటాలు ♦ పుండ్లుగావె
బింబఫలంబులే ♦ పెదవులంచనియందురు
దిగువ తెల్లనిగోళ్లు ♦ తిత్తిగావె,
హర్యక్షము నె కౌను ♦ టంచు దయందురు
నడయాడు సన్నని ♦ నడుముగాదె,

గీ. శుకపిచ్ఛవరలందురు ♦ చోరచనల
నట్టులోనుండి గూసెడు ♦ గుండుగాదె,
మేల్మిబంగరు నిగ్గులు ♦ మెచ్చుకొందు
రయ్యయో, యిదిమాయ ♦ యమ్మగాదె,

అన్నా, నీవును నాయట్లు తోబుట్టువు లుండియేయుండిరి. వారివలె

నన్నుంజూడుము. నీకునమస్కరించెద. నాయెడ సోదరీవాత్సల్యముంచి నన్ను విడిపోమ్ము. చెరుగొడ్డి వేడెద.

(అని పెడముఖముం బెట్టును)

ఉత్త—తల్లీ! సుగుణవల్లీ! నీవుచెప్పినదిచే నాకుం బుద్ధివచ్చెను? నేటినుండియు యిట్టి దుర్బుద్ధిమాని పరసతులందలులుగ నెంచి మెలంగెద. ఇకనాపై నేరముంచక క్షమింపుము,

(అని కాళ్ళపైం బడును.)

కాంతా—అన్నా! లెమ్ము నీకు శుభమగుగాక.

ఉత్త—తల్లీ! ఒక్కమనవి. నీపైభ్రాంతిచే ద్రవ్యమంతయుం గోల్పోతి నిందులకేమి సేయవు?

కాంతా—అయ్యా! నీధనమంతయు పోయెనని చింతింపకుము. నీధనమునకుం బదిరెట్లెక్కుడగు నొకయుంగుళీయకము నాకడం గలదు. దానిని నీకొసంగెదం గైకొని నీఋణవిముక్తిం జేసికొనుము, ఇదిగో! (అని పెడముఖముతో నిచ్చును.)

ఉత్త—(తీసికొని)! అమ్మా! ఇదినాకివ్వఁజెల్లునా? దీని నితరులెవ్వ రంగీకరించి స్వీకరింతురు?


కాంతా—అయ్యా! సందియమేల? రాజాధిరాజులు గ్రహింతురు

ఉత్త—అట్లయిన నీ యుంగరము రొక్కరూపక ముగువరకు నీ పట్టణమునంగల సత్రమందుండుము. నే దీని విక్రయించుకొని వచ్చెద, నీ కేమియుభయములేదు. పోవలసినది యమ్మా.

(నిష్క్రమించును)

కాంతా—(పోవుచు) దైవమా! ఇంకా నా కెట్టియాపదం గల్పించెదవు నెంచితివి ? సర్వేశ్వరా ! సర్వమునకును భారకర్తవు వని నమ్మియుంటిని. తుద కెట్టు జేసెదవు నన్నే. (అని నిష్క్రమించును)

(యవనికజారును.)



శ్రీ

కాంతామతి

తృతీయాంకము

ప్రథమరంగము - మహేంద్రపురములో దుర్బుద్ధియాస్థానము

(ప్రవేశము: దుర్బుద్ధి, అనృతవాది, మహాపాపి అనుమంత్రులు)

దుర్బు—

ఉ. కూరిరదనాపుఁజేష్టలకు ♦ గోవిందుఁడితఁడటంచు లోపల
యార్యా! నుతించుచుందురి మరి ♦ యీడగ నీ భువనంబులెల్లనా
పేరువినంగ బెగ్గడిలు ♦ బెబ్బులి పోలిక నడ్డులేక న
వ్యాదిగ రాజ్యపాలనము ♦ వాంఛదలిర్పఁగఁ జేయుచుంటిగా.

సచివరా! అనృతవాదీ! ప్రజలేమనుచుండిరి.

అనృ—నోరెత్తుటకు వీలున్నదా? మీయాజ్ఞచొప్పున ప్రజల నందఱ సాధించి, వేధించి, బాధించుచుంటి. మీశాసనంబతిక్రమించ నే నెంతవాడను? ఇది రాజశాసనముగదా?

దుర్బు—అనృతవాద! నీవట్టి సచివపుంగవుఁడు గల్గ నాకేమికొఱంత? ఉండిన నీవట్టి మంత్రియే యుండవలయును.

అనృ—చిత్తము! అంతయు తమయాజ్ఞయేకదా?

దుర్బు—మహాపాపీ! నీకార్యములెల్ల వెనుకదీయు ప్రధానముగా నెంచి యాచరించుచుంటివా?

మహా—ఇట్టివిషయము నాకు మీరుదెల్పవలెనా? నా నామధేయమే నేనొనరించిన కార్యములం దెల్పునుగదా?

దుర్బు—నిండా సంతోషమైనది మరచితిని. కులకాంతలంబట్టి వెలకాంతలవలె నిర్బంధించుచుంటివా?

మహా—నిర్బంధించుటయగాదు, నన్ను గాంచిన నారీమణులు బట్టలెత్తి మేమూలనోదాగుచుందురు. అట్టివారింబట్టి నెలికీడ్చినా యిచ్చవచ్చినట్లొనర్చుచుంటిని. అందుచే ప్రజలెల్లరు నన్నుం జూచి పైకేమియు ననజాలక లోలోన నేమేమో యాడిపోసికొనుచుందురు. కాని నేనని ప్రతివానికి గుండెదిగులు ప్రాణతల్లటముగ నేయున్నది.

దుర్బు—సహిత చంద్రి! నీవుగదా యీ దుర్బుద్ధి మహారాజుకు మితిలేని యానంద మొసగ చేయుచుంటివి. మంత్రిమన నిల్లుండవలయు.

మహా—ఇదంతయు తమ కరుణయే కదా?

దుర్బు—మంచిది.

[ప్రవేశము సేవకుఁడు]

మహారాజా? యెవ్వడో యొక నరికుజ. తమ్ము దర్శింపవచ్చి యున్నవాడు సెలవా?

దుర్బు—మంచిది. ప్రవేశబెట్టుము.

[సేవకుఁడు నమస్కరించి, పునఃప్రవేశము ఉత్తమశీలునితో]

ఉత్త—మహారాజా! వందనము. (నమస్కరించును)

దుర్బు—ఓయీ! నీవెవ్వడవు? నిమిత్తకార్యార్థమై వచ్చితివి?

ఉత్త—నాస్వదేశమొక [illegible], కాని [illegible] మా పట్టుకొనవచ్చితిని. మీరు [illegible] నేను దీని గ్రహించి దర్శనమొసంగుడు. (అది యిచ్చును)

దుర్బు—(తీసికొని చూచి) ఓసీ! ఇది నీకెచ్చట లభించినది? స్త్రీలు ధరించుదానివలె గన్పడుచున్నదే? దీని నెందైనతస్కరించితివా?

ఉత్త—అయ్యో! ఇదేమిన్యాయము. ఇదినాసొత్తుగదా? మీరిట్లు బల్కుట న్యాయమా?

దుర్బు—న్యాయమో అన్యాయమో? నిక్కముగఁ దెల్పుము. లేకున్న శిక్షింపఁబడుదువు.

ఉత్త—(తనలో) ఈపరిపాలనము దుష్టబుద్ధియన్న పేరుకుఁ దగియే యున్నది (పైకి) తెల్పెదవినుడు

దుర్బు—తెల్పుము. నామ్రోల బుద్ధిగల్గి ప్రవర్తించుము.

ఉత్త—మీరుపల్కినది నిజమేయగు నీయంగుళీయక మొక రాచ కన్నియయాపె, ఆబిడదీని విక్రయించుకొనిరమ్మన వచ్చితిని.

దుర్బు—ఆస్త్రీయిప్పుడెందున్నది?

ఉత్త—ఈపురమునంగల సత్రమందుండినది.

దుర్బు—అట్లయిన నాబిడను నాకడకుఁ దోడ్కొనిరమ్ము?

ఉత్త—చిత్తము. (నిష్క్రమించును)

దుర్బు—మంత్రులార! ఆరాచకన్నె నెట్లైన గూడవలయును గాన మీరు సమయోచిత మెఱింగి సంచరింపుడు.

[పునఃప్రవేశము ఉత్తమశీలుఁడు కాంతామతితో]

దుర్బు—

ఉ. చక్కనిముక్కుమోవిచక ♦ సారసనేత్రి యెవ్వాని కాంతయో?
చుక్కలఱేని భామినియొ? ♦ సూటిగమారునిరాణియో? బళా
నిక్కమెఱుంగలేయితి ♦ నీటను గోటనుఁ జూడఁ జిత్తముం
జిక్కులపల్పకే బిదపఁ ♦ జేసెనికార్యము దోచదాయెగా?

దుర్బు—ఈ యంగుళీయక మెవ్వరిది?

కాంతా—(తలవంచి) నాదియే,

దుర్బు—గుంచివి. మంత్రులారా! ఈమి గాచకన్నిగాగన్పడుచున్నది. ఈమె యాస్థానముంగుండతగదు. కావున యంతిపురంబునకుం గైకొనిపొండు.

మంతులు—చిత్తము. (శాంతామతిన్ ప్రవేశింపించుదురు.)

దుర్బు—బేరీ! ఇంక నీదారిని నీవు పొమ్ము.

ఉత్త—అయ్యో!ఇదెక్కడిన్యాయము. ధనమీయకయు నంగరమీయకయుం బొమ్మనుట?

దుర్బు—ఇంక నాకడనధికసంగ పేలికపొమ్ము.

ఉత్త—అట్లయిన నాయుంగరమొసంగుడు పోయెద.

దుర్బు—పోయెదవా లేదా? లేకున్న కారాగృహమునంపుదు. ఎవడవ్వరా?

[ప్రవేశము. సేవకుండు]

వసే—దేవా సెలవు?

దుర్బు—నీవీదుష్టునిమనపురమునందుండకుండునట్లావలకుం బారదోలుము.

ఉత్త—(తనలో) ఔరా! ఎంతన్యాయపరిపాలనము. ఈకట్టనము యు నిట చేయుచుండుగాబోలు.

సేవ—ఏదియో గొణుగుచుంటివి. ఏమది? ఇందుండి తరలిపొమ్ము.

ఉత్త—పోయెదగాని సేవకా! నీపేరేమి?

సేవ—నాపేరా? మహానీచుడు.

ఉత్త—(తనలో) మంచి నామధేయమే మీరాజునకు, రాజ్యమునకు, పరిపాలనకుం దగియే యున్నది

సేవ—అధికముగా వాగక పోయెదవా లేదా? (అని నెట్టును)

ఉత్త—[తనలో]ఇంతటి మహాన్యాయపరిపాలన మోదునుగానము. వినాశకాలే విపరీతబుద్ధిః యనునట్లు రాజులకు వినాశకాలమాసన్నమైన విపరీత బుద్ధులు గల్గును, [నిష్క్రమించును.

దుర్బు—సేవకా! నీపనిమీద బొమ్ము. [సేవకుడు నిష్క్రమించును] నేనింక జాగుసేయక నాయంతఃపురమునకుఁ బంపిన యాకాంత తో గూడి రతిరాజసుఖము లనుభవించెద గాక.

[నిష్క్రమించును. యవనికజారును]

ద్వితీయరంగము—అంతఃపురము.

[ప్రవేశము—దుర్బుద్ధి, కాంతామతి.]

దుర్బు—తన్వీ! పలుకవేమి? నాపైయలుకా?

ఉ. కోపమదేలనే?యనిత ♦ కోరికతో నిను వేడుచుంటి సం
తాపము, దీర్చిపోవుమిక ♦ తాళఁగఁజాలనె మందయాన! నా
పాప్పుకుఁ జేరవేమి ? మధురంబగు పల్కులు పల్కవేమి ?నే
పాపము జేసినాడనె ? కృ ♦ పామతి నన్గడతేర్చు వేగమే.

కాంతా—[నిరుత్తరయగును.]

దుర్బు—కాంతా ! ఎంతబిలిచినను బల్కవు ? ప్రత్యుత్తరమీయవు? ఔను! మంచిమాటలకు మామిడికాయలు రాలునా? నిన్నింక బలిమినిబట్టుటయే యుచితము.

కాంతా—[తలవంచుకొని]అన్నా ! నేనెన్నోవిధములఁ బ్రతిమాలు చుంటినే? కనికరము లేదా ? నీతోబుట్టువునని తెల్పితినే? ఇఁక నిమాత్సర్యము వీడవే? కట్టా!యేమిగతి?

దుర్బు—రామామణీ! నన్నేల బ్రతిమాలెదవు? నీవు బ్రతిమాలినం తనే మిన్నకుందునని కొంటివా? అట్లకల్ల, ఈదుర్బుద్ధిమహా రాజు గుణగణంబు లెరుంగక మాటలాడెద వేమి?

కాంతా—అన్నాయని యెన్నోవిధముల(బ్రతిమాలినను నీబుద్ధిమరల కున్నాదే? నీవు క్షత్రియుండవు(గావా ? క్షత్రియ ధర్మము

తెలియఁగవా? నీకుఁ దోఁబుట్టువులు లేర! నీభార్య నెవ్వఁడైని నిర్బంధించ నీకు సమ్మతమగునా? నీవా! ఇంక నీ దుర్బుద్ధి మాని సన్మార్గము ననుసరింపుము.

దుర్బు— కలికీ! నీవెంత సరసోక్తులాడినను సమ్మతమేకాని నీవు నామనసంతోషముఁ దీర్చి సన్మానింపఁ జేయువఱకు నిన్ను విడువను.

కాంతా— ఓరీ! నీ జన్మమందంతయు నీతి నేరవలేదా? నీకుపదేశించువారలు లేరా? ఒకవేళ యుండినను వారి యుపదేశము నీకు విషమయ్యెనా?

మత్తకోకిల

దుర్బు— మానుబాలిక నోర్వలేనిక ♦ మాటలేటికి? మానినీ!
ధీరుఁడీ దుష్బుద్ధియుంచును ♦ నీమతిన్ నను గూడుమీ.

కాంతా— నీరబుద్ధిగలార లన్యుల ♦ స్త్రీలఁగోరుదురే? బళా?
ఘోరపాప మటంచు మదిలో ♦ గొంకవేలర? మూర్ఖుఁడా!

దుర్బు— పాపమెట్టిదో దెల్పవే వృదు ♦ పాటలాధరి! వేగమే
కోపమేలను జాగుసేయక ♦ కోర్కెదీర్చవె కామినీ!

కాంతా— పాపమెట్టిదో దెల్పవలెనా! ♦ పాపుఁడా మరి నీవెగా
పాపిఁ జేరకు దవ్వునుండుము ♦ బాడిగాదిది నీకుఁడా!

దుర్బు— కాంతామణీ! పాపమగునది గలదా! బరాంగనలఁ గూడిన పరువుఁబోవునా!

సీ. పరనారులను గూడు ♦ పాకాసుర విరోధి
సురగుణంబులయందు ♦ పరువు చెడెనె!

కాంతా— పరనారి యాహల్య ♦ బామఁగోరి యతండు
బడరాని యిక్కట్లు ♦ బడఁగలేదె!

దుర్బ—తారతోఁగూడిన ♦ తారాపతికి యేమి
లోపంబు గల్గెనే ♦ లోలనేత్రి
కాంతా—తారతోఁ గూడిన ♦ తారేశు గాంచవె
కళలు క్షీణంబుగాఁ ♦ గళవళముగ
దుర్బ—రాధతో స్నేహంబు ♦ రహిఁ సల్పు కృష్ణు
నాదిదేవుండని ♦ యరుగ లేవ
కాంతా.—రాధతోఁస్నేహంబు ♦ రహిఁ సల్పిన కృష్ణు
డోలగంబున బేలు ♦ పలుగాడె!
దుర్బ—గీ. వలనీకథ లెల్లను ♦ చాలుచాలు
నాదు కోర్కె-దీర్పవే ♦ నళినయన!
కాంతా—చాలుచాలింక బుద్ధినీ ♦ కేల లేక!
అరయ నగ్గోరు నిడుముల ♦ నందగంపు.
దుర్బ—మిటారీ! నేనింక నిలువజాల. [అని చెయ్యి కట్టుకొనబోవును]
[అనుబంధము 9]
కాంతా—[తనలో] పీపి బారినుండి యెట్లైనను కపటోపాయంబు చే
దప్పించుకొనవలెను, [ప్ర] రాజా! తొందర పడకుము,
దుర్బ—కామినీ! ఏమది. తెలియబల్కుము!
కాంతా—తెల్పుటకుఁ గొంచము సందియ మున్నదిగాని నోరాడుట లేదు.
దుర్బ—సందియ మక్కఱ లేదు. సత్వరముం జెప్పుము.
కాంతా—నే నెంతకాలము నుండియో యిట్లుగా దిమ్మరుచుంటిని.
దుర్బ—ఎందులకు,
కాంతా—నామదికి వచ్చిన పురుషుండెవ్వఁడు దొరకునా, యని,
దుర్బ—నీమదికి నే నచ్చియుండ లేదా,
కాంతా—ఆ నచ్చు కేమి.
దుర్బ—వచ్చియే యుంటివిగదా, ఏల యింతరాద్ధాంతము జరిపితివి

కాంత — నాయెడ మీకు ననురాగము కలదో లేదో యని యిట్లు జరిపితిని.

దుర్బు — ఏ తమాట? లేకేమి. నీ వెట్లొనరింపుము న్న నట్లొనరింపనా

కాంత — అట్లయిన నిన్నే వరించదలచితిని.

దుర్బు — మున్మాటికి నిజమే పరిమట?

కాంత — ఊఁ. అందుకే మరి వచ్చినది.

దుర్బు — అటులైన జాలమేల? రమ్ము యంతిపురంబునకు.

కాంత — (తనలో) ఎట్లయిన వీనిని నమ్మించి యావలకు దాటవలెను (పైకి) పిచ్చి రాజా! అప్పుడే యంతిపురంబునకా? ఇల్లలికి ముగ్గు పెట్టిన మాత్రమున పండుగ వచ్చునా!

దుర్బు — ఇంకేమి మాటుంకను గలదో నుడువరాదా?

కాంత — నీక్షేమముఁ గోరి వచ్చియుంటిని, నీ వంగీకరించిన సీకు, దక్కుదును.

దుర్బు — నాక్షేమముఁ గోరియే దెల్పుచుంటివా?

కాంత — ఊఁ, అదేమరి.

దుర్బు — ఐన జాగేల? తీవ్రముగఁ దెల్పుము.

కాంత — వినుము. నాకొక వ్రతము గలదు

దుర్బు — అది నాకడనే దీర్చుకొనరాదా?

కాంత — అది దీర్చిన నీకోర్కెయే దీరగలదు.

దుర్బు — ఏమది తెల్పుము.

కాంత — అది గౌరీవ్రతము.

దుర్బు — ఈవ్రతమున కేటుగా వలయును?

కాంత — ఇందులకా? లెక్క లేని ధనవ్యయము కాగలదు.

దుర్బు — అందులకు నాకు సమ్మతమే యగు, ఇంతియే? మరేమి యులేదు గదా?

కాంతా—లేకేమి మరొకటి పెద్దనియమమే గలుగు.

దుర్బ—అంత పెద్దనియమమేమి? అదియుం దెల్పుము.

కాంతా—వినుము. నాకొక సౌధమునిర్మింపవలయును. అందునారు మాసముల నారుదినంబులు గౌరినే పూజింపవలయును. అందుల కనేక దానము లొనర్పవలయు. అందులకు, దగినధనము వలయునపుడెల్లఁబంపుచుండవలెను.

దుర్బ—గీ. ఇంత కాలము గమనీదు ♦ నెట్టులోర్తు?
కొద్దికాలంబుగా మార్చు ♦ కొనకయున్న
నేను జీవింతునను మాట ♦ మాని వేడ్క-
మదిని యోజించుకొనుమిక ♦ మందగమన!

అబ్బా! ఆరుమాసముల యారురోజులే? అంతవఱకు నేను నిలువ గలనా? పోనిమ్ము, ఆరుమాసములు వీడి యారురోజులే చేయరాదా!

కాంతా—అట్లొనర్చుటకు వలనుపడదు. తొలుత, నీయట్టి పురుషశ్రేష్ఠుండు, రాజకులాభరణమును దొరకునాయని యట్లొనర్చితిని, కాని నీవింత శీఘ్రముగ నాకుఁ జిక్కెదువనిదలంచనైతి. అయ్యో! ఏమి నాబుద్ధిమాంద్యము. అప్పుడు నాకింత జ్ఞానముండిన యిట్లొనర్పకుగదా!

దుర్బ—ఎట్లో ప్రాణము నిల్పుకొందును లే.

కాంతా.—మరొకటి మరచితిని.

దుర్బ—ఏమది?

కాంతా—నావ్రతము సమాప్తమగువఱకు నీవుగాని నీసేవకులుగాని నావ్రతాలయముకడకు రావలదు పడదు.

దుర్బ—అయ్యో ఏమిది నిన్ను జూచియైనఁ బ్రాణములు నిలుపుకొందమనుకొంటినే!

కాంతా—నీరూపము నాకన్నుల కనపడరాదు. నీశబ్దము నాచెవులకు వినఁబడరాదు, అట్లుగాక తప్పిజాఁరితివేని శిరము వేయివ్రయ్యలై చత్తువు (కొంచెమాగి) అయ్యో! రాజా! నీవుచచ్చిన నాకింక దిక్కెవ్వరు? ముందు నాగతియెట్లున్నదో కదా? నీక్షేమమును నాసౌఖ్యము కు గూర్చి చెప్పితిని.

దుర్బు—ఓహో! నాక్షేమమును గూర్చియే సర్వము దాపక జెప్పితివా

కాంతా—ఊఁ. అందు కేమనిరి.

దుర్బు—అటులైన రమ్ము పోదము. (వెంటనంటును)

కాంతా—దూరమున నుండుము, దూరమునను౦డుము. ముందునీవు సాగుము.

దుర్బు—రమ్ము. (ముందుపోవును)

కాంతా—(వెంటపోవును.) (యవనికజారును)

(తృతీయరంగము—కాంచనమాల సౌధము.)

[ప్రవేశము,—కాంచనమాల.]

అహా! మోహమెంతపాడుది. త శరీరము తన నెఱుంగకుండ జేయుకగదా? నా యందచందములఁజూచి రాజాధిరాజగుప్రతాపసేనుఁడు నన్నుంగూడి ధనమెల్లగుల్లవెట్టినాడు. ఒక్క-ధనమేమి? రాజ్యమంతయుఁగోల్పోయి తుదకు నిలువ నిడలేక, కుడువఁ గూడులేక హాహారవమెత్తి జరించు చుండె, ఔరా! వారకాంత పొందెంతధనాధిపునైనను, ధనహీనునిగఁజేసి పడరానిశ్రమలఁ బాలొనరించుకగదా! ప్రతాపసేనా! నీవు నా చెంతకుఁ జేరునపుడెంత గౌరవము గనుంటివి పిమ్మటనాకు దాసుడవై పెద్దలవాక్యముల వినక రాజ్యమును. భార్యను గోల్పోతివే! ఇందులకు నేనేగదా కారణము! ఛీ! నేనెంతపాపురాలను! ఓప్రతాపసేనా?

సీ. నారూపమును జూచి ♦ నన్ను వీడకకదా!
గురునాజ్ఞ మీరిట్లు ♦ గులికినావు
నాయౌవనను జూచి ♦ నమ్మివచ్చియెగదా!
భార్యను వనముకు ♦ బంపినావు
తుచ్ఛసుఖంబంచు ♦ నిచ్చయించక గదా!
కులగౌరవమంత ♦ గలిపినావు
నృత్యగీతకళలు ♦ నిత్యంబు వినగ గా!
మేనుమఱచి నీవు ♦ మెలగినావు

గీ. రాజ్యపాలనమంతయు ♦ దగులబెట్టి
ప్రజల సౌఖ్యంబు లెల్లను ♦ పాడుచేసి
నాదుచెంతను జేరితౌ ♦ నమ్మితకట!
వేశ్యలతో పొందు విటులకు ♦ వెతలుగావె.

నే నగవనేల! బుద్ధిహీనులై విటకాండ్రు మాగుమ్మములదరిం జేరి మమ్ముప్రార్థింప మేమేమి సేయగలము! అంతయు నిటులదేలోపము మేమువారలం బ్రార్థించితిమా? మాగృహంబుల లంకరించుమంటి మా! తల్లిదండ్రులమాటలను సరకుజేయకపోయరులై, చదువుసంధ్యల మాని త్రాగుబోతులై మావేశ్యల వాడంజేరి సర్వముం గోల్పోవు చుండిరి ఇందులకు మే మేమి సేయగలము? మా దేమిలోపము?

(నిష్క్రమించును.)

[ప్రవేశము — ప్రతాపసేనుండు ఒకవైపునుండి]

ఔరా! కాంచనమాలా! ఎంత జేసితివే!

ఉ. కూడును నీళ్ళులేకంగను ♦ కూటికి నేటికి మాడునాథులే
జాడనుబోదువేశ్యనిట ♦ పాదముగొంచెము బెట్టువంచు నే
వేడెదనిప్పుడాసఖియు వేయదె బోనము పొట్టనిండం మో
మోడకబోదు పూర్వవిధి ♦ మాచితిత్తో మరిసాని యింటికిక!

ఆహా! సర్వమును కాంచనమాలకు ధారవోసితి. అన్నపానీయంబులకు దూరమైతి. కులాంగనలు గోహోప్వాయిరి? బంధుజనంబులకుఁ బగవాడనైతి. పరిజలకు తృణప్రాయుడనైతి. కష్టా! తుదకు నేను మూడుదినములనుండియు యింత కూడుదొరకక క్షుద్బాధచే మిగులగాసిలుచు కృశియించియుండితి. పూర్వపరిచితురాలగు నాకాంచనమాలయైన యింత కబళముఁ బెట్టకుండునా? యని నమ్మివచ్చితి. ఆమెయు నేనును నో! ఏమినా వెఱ్ఱి? కాలముతీరినను. ధనహీనతనమయినను, స్నేహితులుందురా! గౌరవముండునా! తుదకు కడజాతివాఁడు సైతము నన్న హీనునిగజూచును. ఇంతియేల! కాంచనమాలను బిలిచెదగాక. (తలుపుతట్టుచు) కాంచనమాలా!

(ప్రవేశము—కాంచనమాల ఒకవైపున...)

ఎవ్వడవు నీవు! కాచనమాలాయని ఖండితముగ బిలుచుచుంటివి. నీవెవ్వడవు!

విప్రి—కాంచనమాలా! ఇంతలో నేమఱచితివా!

కాంచ—ఎవ్వడవో యెఱుఁగను ఆనేకులఁ బొమ్ము!

విప్రి—కాంచనమాలా! మనవి.

గీ. కూడు దిని నేటికి నేఁడు ♦ మూడునాళ్ళు
లెందుదొరకక గబళంబు ♦ లింనుజేరి
వేడుచుంటిని పట్టెడు ♦ వేయవమ్మ
మానినీమణీ! కాంచన ♦ మాల! నాకు.

కాంచనమాలా? ప్రాణములు పోవుచున్నవి అతిప్రసాదమొసగితివేని వానినోటనిడుకొని నాతోపను నేను పోయెదను. పూర్వస్నేహమైన దలపునూ!

కాంచ—బుద్ధిహీనుఁడా! నీవు నాకు పూర్వస్నేహితుడవా! నోరు

మూసికొనుము. ఈతూరిట్లుభాషించిన లిగిన బుద్ధిఁజెప్పించెద పొమ్ము. సాదములేదు గిదసులేదు (అని లోనికిపోవును)

పతితా—అక్కటా! పతితాపసేతునికీవేశ్యాస్నేహామువలన నెట్టిగతిగ ల్గినది. తుదకునొక్క మెతుకైనదొరకక క్షుద్బాధచేకుంది పాణములు వీడవలసెనే! హా! దైవమా ఎంతనిర్భాగ్యుడ

సీ. తండ్రి తద్దిపైనఁ ♦ దలచక మదిలోన
వెలకాంత చెంగట ♦ మెలగినాడ
భార్యసౌందర్యంబు ♦ భావమందెంచక
వేశ్యకాంతకుఁజిక్కి ♦ వెలసినాడ
కులగౌరవమునుంత ♦ గోల్పోవు టెఱుగక
భోగకాంతకుసేవ ♦ బూనినాడ
రాజ్యమందుఁ బ్రజల ♦ రాయిడులరయక
పణ్యాంగనగృహాన ♦ పండినాడ
గీ. యింతకునుబుద్ధిలేక రో ♦ యింతిచేతఁ
జేరి నే నిట్టి కష్టముల్ ♦ దీరిపోవ
కుండునట్టుగఁ జేసుక ♦ మందినాడ
వేశ్యలను గూడువారికి ♦ వెతలివియెకా?

ఓ భారతీయులారా! సోదరులగు నోపటులారా! ఇదియంతయు నాయనుభవముచే నుగ్గడింపుచుంటి.

సీ. ధనమంతయును లాగి ♦ తన సేవకుని జేసె
వెల కాంత పొందింక ♦ వలదువలదు
రాజ్యమంతయుఁ జూపె ♦ రాజసమెడ బాపె
వెలకాంత పొందింక ♦ వలదువలదు
పట్టెపన్న మందెందు పు ♦ ట్టకుండఁగఁ జేసె
వెలకాంత పొందింక ♦ వలదువలదు
సన్యాసివేషంబు ♦ నన్యాయముగ వేసె
వెలకాంత పొందింక ♦ వలదువలదు

గీ. వేశ్య కాంతను గూడ నీ ♦ వెతలునాకు
వచ్చిచేరెను గటకటా! ♦ నిశ్చయముగ
సుగుణధనులార ! భారత ♦ శూరులార
పోకుడింకను వేశ్యల ♦ పొందుకొంకు.

మరియు

మ. వెలకాంతల్ గపటంపుఁ బ్రేమ నహహా ♦ వేల్ వేలుగ ద్రవ్యంబు లి
య్యల బెన్వేఁడియులాగి భిక్షకుని గా ♦ సింతైన లేకుండఁగన్
యిలువాకిండ్లను సమ్మఁజేతు రకటా! ♦ యిస్సీ మహామారులౌ
వెలయాండ్రన్ మరిగూడదింకయనుచున్ ♦ వేనోళ్ళఁ బ్రార్థించెదన్

ఉ. గాన కళాదులన్ గనియు ♦ కామము నెత్తికిమెక్కి యెక్కడా
మానము మంటగల్పినతి ♦ మాంద్యుఁడనై జరియించినాడ యా
మానిని వేశ్యకాంత యను ♦ మానము లేకను జేసె భిక్షుకున్
మానిత రాజ్యలక్ష్మి! ప్రియ ♦ మానిని గోల్పడినాడ దైవమా!

గీ. చిచ్చుకొంపను నిడికొని ♦ చింతనొంద
ఫలముగల్గునె! పుడమిలో ♦ ధన్యులార
గల్గె యిప్పుడుకష్టైచే ♦ కష్టము లిట్టు
మీరలైనను సద్బుద్ధి ♦ మెలగుడింక.

సర్వము గోల్పోయిన నేనింత నీతిజెప్పినను ఏమిలాభము! తొలుత నాగురుఁడు నాకెంతయో నీతిబోధించలేదా ! నేనద్దానివింటినా ? పాపమా గురూత్తముఁడైనను పల్లదంబులఁబలికినది వేశ్యమాటలు వినియేగదా ? రాజ్యమందు ఁగూడ నిల్వనీయక పరదేశములకుఁబార దోలినది, ఇట్టి గురుద్రోహినగు నాకిదియేశిక్ష,

(అనుబంధము 10)

నేనింక నాప్రాణకాంతయగు కాంతామతిని కాంతారమందు నేమఱచు ఈ సన్యాసివేషమును విడిచెదగాక. (నిష్క్రమించును.)

[పునఃప్రవేశము— కాంచనమాల.]

ఎట్టిపండితుడైనను, ఎట్టిశూరుడైనను, ఎట్టిధనికుడైనను, మోహము పదదాసునిగ జేయుచున్నది! ఆహా! మోహమెంత చెడ్డది! ఇప్పుడమియందు వారాంగనలకులమువంటి నీచకులమును, వారివృత్తి యంత నీచవృత్తియు నేకులమందును లేదు. దైవము మమ్మొకఱి కొక్కరి గృహిణులఁ జేయక పలువురికేల జేయవలెను! ఇట్టి మావారాంగన లెందఱెందఱో జోగుల జేసి పడరాని నిందల పాల్పడుచుండిరి పాపాను! ఇందు మావేశ్యల లోపమేమియున్నది! అంతయుఁ బురుషునిదే లోపము. ఏమున పితార్జితములగు మడిమాన్యములమ్మి మా కొసంగుమని వేశ్యలు విటులను బాధించిరా! ఇపుడు మా వేశ్యాకులమందు గూఢసంఘముల స్థాపించి వ్యభిచారవృత్తిఁ బారద్రోలవలయునని పాటు పడుచుండిరి. చాలవఱకు సంఘ మభివృద్ధిగానే యున్నది, ఇప్పుడు వ్యభిచారదేవత నానాటకుంది కృశించి క్షీణదశ నందుచున్నది. వ్యభిచారమన్న మాకులమందుమనసే గాని మఱి యేకులమందును లేకుండె. ఇపుడన్ని సర్వకులముల యందును గలదు. శ్రీమంతులు సైతమిదే జేయుచుండిరి. వారికిగట్టి బుద్ధియుఁ దిన మెందుకు రాలేదా? ఓ భారతీయసోదరీమణులారా? వారకాంతలారా? నామాట వినుఁడు.

సీ. అరసమ్ము వారకకొ ♦ వెసమానమును నమ్మి
కాలంబు గడపెడి కాంతలార!
అర్థమ్ముకై మహా ♦ యాశ జెందుచునుండి
పరులమాటలవిని గోరు ♦ పడఁతులార

తుచ్ఛసుఖముఁగోరి ♦ దోషమెంచక కొటు
లనుకూడి సుఖియించు ♦ లలనలార !
రోగినైననుసరే ♦ భోగింపడబ్బుకు
చూచుచుండెడి తుచ్ఛ ♦ సుదతులార !

గీ. పాపభూయిష్ఠమైన యీ ♦ పాపవృత్తి
విడిచిపెట్టుకురంచు నే ♦ వేఁడుగతుల
వేడుచుంటిని ప్రియులార ♦ వెలదులార !
భరతభవులార ! మణులార ♦ భామలార !

ఇట్టివ్యభిచారవృత్తి వలననే పరదేశవ్యాధులగు వంటువ్యాధు
లచే క్షీణించి తుదకు సంతానహీనులగుటకుఁగూడ కారణము.

మరియు,

సీ. కులకాంతలనుబాసి ♦ కులధర్మములరోసి
సొంపంచలఁజేరు ♦ నరులార!
చిన్నపెద్దలటంచు ♦ నెన్నక మదిలోన
వెలకాంతలను జేరు ♦ వ్యక్తులార,
పూర్వార్జితములెల్ల ♦ పూజ్యంబుగా నమ్మి
రాగమ్ముచేఁ జెడు ♦ జోగులార,
ధనధాన్యములుఁజెల్ల ♦ దాస్యవృత్తినిబూని
కాపురమ్ములులేసి ♦ నాథులార,

గీ, వలదు వ్యభిచారవృత్తిచే ♦ గలుగు నఘము
వేశ్యకాంత భోగంబుచే ♦ వెలిలుగల్గు
మానుఁడదియని మ్రొక్కెద ♦ మాన్యులార,
సుగుణధనులార, భారత ♦ సూనులార;

వ్యభిచారవృత్తిచే యఘంబు గల్గునయా, యశంబు పోవునయా
మన సనాతనధర్మములు బోధించుటలేదా? అందు వేశ్యాసంగమా

చేగల్గు నష్టకష్టములు కనులారఁ జూచితిరిగదా? ఇంక వేశ్యల గో
వారి స్నేహముఁ జేయకుండురుగాక యని వేవిధములఁ బ్రార్థించి

(అనుబంధము 11)

(నిష్క్రమించును. యవనిక జారును.)

తృతీయరంగము.

ప్రదేశము—అడవి.

[ప్రవేశము—ప్రతాపసేనుఁడు విషాదమున]

(అనుబంధము 12)

అయ్యో! ఎంత ఘోరము? ఎంతదుండగము? ఎంతపాపము ఎంత తాపము? కులకాంతను ఘోరాటవుల పాలొనర్చిన మహాపాపుఁడ-నీచుఁడ—కట్టా! నన్నీ యధోగతిపాలొనర్చినది యారాత్కురాలగు కాంచనమాల గాదా? నాకా దుర్జాతిస్నేహము గల్గకున్న నియ్యగచాట్లు రాకుండునేమో? ఆపాపిమోహాంధకారమున మున్గి భార్యమోముం జూడక దాని మాటలే వేదాక్షరంబులని నమ్మిన నాకింతయోగము సంభవించినది. కట్టా, భార్యమోమైనఁ జూడనిచ్చినది గాదు—నా ముద్దుగుమ్మ నదిసి ముచ్చటించనిచ్చినది గాదు— అంతయు మహాగారడి జేసినది—మాయ యొనర్చినది—మసిఁబూసినది—రాజ్యభ్రష్టునిం జేసినది—అన్నపానీయంబులు లేక యల్లాడునట్లొనర్చినది—తుదకీ సన్యాసివేషము వేయించినది—ఆహా, కాలమా, నిన్నువర్ణించనే కవికిందగును? కవులు కలమునకుఁగూడ నెమురైతివే?—లోకులను లోకమునునీస్వాధీన మొనర్చుకొంటివే?—ఔరా, కాంచనమాలా, ఎంత జేసితివే? నీ మోహరజ్జువుచేనన్ను బందీకృతునిగఁజేసి నన్నెల్లవిధముల సన్యాసిని జేసితివిగదా? కులటా, నీ యాజ్ఞమీరక కులగురువును రాజ్యభ్రష్టునింజేసి తత్ఫల మందుచుంటిని. ఓ, ప్రాణప్రియా, కాంతామతి

నీ వెందేగియుంటివి ? అయ్యో, ఈఘోరారణ్యమున నేక్రూరమృగంబుల వాతఁ బడితివో యెఱుంగజాల, లేక ప్రాణకాంతునిచే నిరాకరింపబడిన నే నుండిననేమి లేకుండిన నేమియని యసూయచే నెంపైనఁ బ్రాణములు గోల్పోతివా? నాకెవ్వరు జెప్పి నన్నూరడింతురు నీ సుందరవదనారవిందము గాంచు భాగ్యమబ్బునా ? అదియేకల్ల అయ్యో, ప్రాణేశ్వరీ, నీపాల నాదిక్కుమాలిన వేశ్య మహామారియయ్యెఁ, ఆ వేశ్యయే మొహర్చినది? నేను నిన్ను సగౌరవముగఁ జూచి ప్రేమించిన నీకీకడగండ్లు రాకుండునుగదా? నిక్కముగ నీపాలిమారిని నేనేయైతిని.

సీ. ఎన్నఁడు నాయింతిఁ ♦ గన్నదమ్ములఁగాంచి
సంతసంబున నుండ ♦ జాలువాఁడ
నెన్నఁడు నాకాంత ♦ నెలమిమీరఁగఁ గాంచి
ముచ్చటలాడుచు ♦ మురియువాఁడ
నెన్నఁడు నాప్రియ ♦ వన్నె చిన్నెలుఁగాంచి
బిగికౌఁగిటను నెప్డు ♦ బెనఁగువాఁడ
నెన్నఁడు నారాణి ♦ యున్న సొగసును గాంచి
ప్రాణమిదంచని ♦ ప్రబలువాఁడ

తే. గీ. నెన్నఁడింక నాదైవంబు ♦ నన్ను నాలి
ప్రాపుఁజేరిచి సౌఖ్యంబు ♦ జూపఁగలుగు
గటకటా, యట్టిపుణ్యంబు ♦ గలుగనౌనె?
లేదు యీజన్మకికమీఁద ♦ లేదు లేదు.

దైవమా, ఇంక నేనేమిచేయుదును. దురాత్ముఁడగు నన్నుఁగూడుట చేగదా నాపురంధ్రికిట్టియిడుములు. అయ్యో, కాంతామతీ కాంతామతీ, నడుమ కాళ్ళాడకున్నవి.

[ప్రవేశము — దూర్వాసుఁడు.]

ఇతఁడెవ్వఁడైయుండును, ప్రియకాంతా వియోగంబుచే విషాదమునందున్నాఁడు. విచారించెద. ఓయీ, నీవెవ్వఁడవు ,

ప్రతా — తాపసేంద్రా, వందనములు.

దూర్వా — సుఖంబుండుగాక. నీవెవ్వఁడవు? విషాదమేల ?

ప్రతా — అయ్యా, తొలుత నేనెవ్వఁడైననేమి ? నేటికి సన్యాసి నైతిని.

దూర్వా — ఓయీ, సంశయము. నీ చరిత్రమంతయు విశదీకరింపుము

ప్రతా — మహాత్మా, నేను ప్రతాపసేనుఁడను భూరమణుఁడను. వేశ్యాసక్తుండనై సర్వముం గోల్పోయి యీ వేషము ధరించిన సన్యాసిని, వేశ్యమాటలు నమ్మి కులకాంతను కానలఁ బాఱఁద్రోలిన నీచాత్ముఁడను. నన్ననుగ్రహింపుము.

(పాదములపైఁ బడును)

దూర్వా — (దివ్యదృష్టిఁజూచి) వత్సా, లెమ్ము ప్రతాపసేనా ,

తే. గీ. నీ సవిస్తారమంతయు ♦ నెఱిఁగితిర
దివ్యదృష్టిఁ గనుంగొంటి ♦ దిగులువీడు
నీకొఱకు నా పతివ్రత ♦ నెమ్మితోడ
గౌరిపూజలచే ప్రొద్దు ♦ గడుపుచుండె

ఓయీ, చింతలుడుగుము. నీ నిజకాంత నీ రాకకై నిరీక్షించుచు గౌరీవ్రతము నర్పుచున్నది. కొలఁది కాలమున నీభార్యం గలియఁగలవు.

ప్రతా — మహాత్మా, తమకెఱుకఁబడని వార్తలుండవు నాయెడ కరుణించి నా ప్రాణేశ్వరి యెందున్నదో సెలవీయ వేఁడెద.

అయ్యా, నాయింతి యుండు పురము దెల్పవేఁడెదను.

దూర్వా — ఓయీ, ప్రతాపసేనా ,

తే. గీ. నాల్గుయోజనముల దవ్వ [illegible]
[illegible]
[illegible]
సర్వము [illegible]

నాకనుష్టానమున [illegible] (పోవిడఁబోవ)

పతి—(ఆశ్చర్యంగి) [illegible] నుండినదా ? అంతయు నిక్కమనునా ?

దూర్వా—ఓయీ! [illegible] ందల్పితింగదా పోవ రాదా?

పతి—అయ్యో! [illegible]

దూర్వా—(కోపముతో) [illegible] లులత వేశ్యనుం చుకొను [illegible] నుదాంధ కార ముచే [illegible] సిమోహముం జూడదరితము గాను. [illegible],

(నిష్క్రమించును.)

పతి—కట్టా! [illegible] ముంటతగిలి పోయెనే! [illegible] యెఱుంగ [illegible] బొట్ట తివి ? [illegible] పూర్ణముగ నెఱింగింపక [illegible] నాసతి నరోపాగ్నిని బరపి తనదాని [illegible] ? పాశ్వే శ్వరీ! [illegible] బడుచుం టివోగదా! [illegible]—యెంత దుడుగ [illegible]—[illegible] రాకారము మహాపాతకు [illegible] నుకకు వచ్చు చున్నాడు. ఆహా! [illegible]

క. వెలకాంతవలన నివ్విధి
గులకాంతను గోలుపోతి ♦ గూటికి కరవై
పలుశ్రామములం బడనావెను
గలనైన నిబోధనంచు ♦ కట్టా, యెఱుంగన్

(నిష్క్రమించును)

(యవనికజారును.)

— —

[పంచమరంగము:—కాంతామతి సౌధము.
ప్రవేశము?—కాంతామతి సౌధముందాసీనయై]

(అనుబధము 13)

ఆహా! దుష్టుండగు యీదుర్బుద్ధిరాజుచేఁజిక్కి నేఁటికారుమాసములైనది. తొలుతవానితో నారుమాసముల నారుగోజులు గారీవ్రతము సేయవలయునని యాతని సమాధానపరచితిని. కట్టా! నేఁటికాఱుమాసములు గతించె నింక నాఁడుదినంబులే గడువుగలదు. ఈ షణ్మాసముల నుండి యనేకులీ వ్రతిదానములకొఱకును, భుక్తమునకును, నేత్రోత్సవముగఁ దిలకించుటకును, లెక్కకు మిక్కుటంబుగ వచ్చుచుండిరి కాని అందు నాప్రాణకాంతుని యాగమనములేదయ్యో హా! దైవమా! ఆఱమాసములనుండి రాని నాప్రాణేశ్వరుఁడీయారు దినములలో వచ్చినను గాపాడునా? అసంభవము. అసత్యము ॥హా నాథా!

[ప్రవేశము;—ప్రతాపసేనుడు]

(అనుభందము 14)

హా! కాంతామతీ నేనెంతపాపుడ, ఎంతసూరుడ. ఎంతనీచుడ కనుక నే నాకీగతి గల్గినది.

కాంతా—(తనలో) ఈమహానుభావునిజూడ నాప్రియకాంతునిపోలి

కగానుండె, అయ్యో! నాకంతటి భాగ్యముకల్గునా? ఒకరినిభార్య లేక యొకరుండరా? ఐన నీయన సమాచార మేమి యో యడిగి తెలిసికొనియెద. (ప్రి) అయ్యా! మీరలెవ్వరో యెఱుంగ! కాంతామతి, కాంతామతి యని మిగుల దుఃఖించుచుంటిరి ఆమెకును మీకును నేమైన బాంధవ్యముండెనా? తెల్పుడు.

ప్రితా—మహిళామణీ, నీవెవ్వరిదానవో నేనెఱుంగ. నా ప్రియకాంతకొఱకై వనముల దిరిమ్మరుచుండ, అందు దూర్వాసమహాముని నన్నుగని నావృత్తాంతమంతయు నాలించి "ఓయీ నీభార్య మహాపాతకపురమున నీకొఱకై గౌరీవ్రతము సేయుచున్నదిఅనినుడువ నేనీపట్టణముం జేరి వెదకి వేసారితిని. నా కాంతజాడ తెలియదయ్యో! శరీర మలయుటచేత యీతిన్నెపై శయనించి యెల్లి నెనుకుదమని యిందుజేరితిని! ఇదియ నా వృత్తాంతము.

కాంతా—[స్వ] ఇద్దంతయు నావిషయమైన చరిత్రవలెనే యుండినది ఐన నడిగి తెలిసికొనియెద. [ప్రి]మహాత్మా! నీభార్య యేకారణమున నడవుల పాలయ్యెనో దెల్పవేడెద.

సీ స మా లి క

ప్రితా—సీ. కాంచనమాల రో ♦ కాంతయింటికిఁ జేరి
జెప్పినట్లెల్ల నే ♦ జేసినాడ

కాంతా—ఆయ్యో, ఎంతమోహమునంబడితిరి, అట్లు సేయదగునా. ఆపైని,

ప్రితా—పరిణయంబును లేక ♦ బ్రహ్మచారిగనుండఁ
గూడదటంచని ♦ గురుఁడుబల్కి—

కాం—ఆహా, అతఁడెంతపుణ్యాత్ముఁడు,

ప్రితా—బలవంతముగ నాకుఁ బరిణయం బొనరింపఁ
గారాగృహమున నా ♦ కాంతసడితి

కాంతా—పాప మాకాంత [illegible] [illegible] గావించిరి ఆప్పైని,

పరితా—అంధు [illegible] ♦ [illegible]

[illegible] ♦ కలుష [illegible]

కాంతా—[స్వ] దైవమా, [illegible] నా [illegible] మొగడా, పిమ్మట

నేమి జరిగెను? [ప్ర] [illegible],

పరితా—నారాజ్యధనధాన్య ♦ మా [illegible]

[illegible] ♦ [illegible] బడిరయె

కాంతా—[స్వ] [illegible]? [illegible] [ప్ర] [illegible],

పరితా—[illegible]

[illegible] ♦ చెప్పనేల,

కాంతా—[స్వ] [illegible] [ప] పిమ్మట

పరితా—గీ. అంత [illegible] నా ♦ [illegible]

ను [illegible] వెదకుచు ♦ [illegible]

గాంచి [illegible] ♦ [illegible]

[illegible] ♦ [illegible].

అంత నగరమున [illegible] నాథుని [illegible] మతిని వెదకుచుం టినిగాని కాంచ [illegible].

కాంతా—మహాత్మా,

గీ. నిమ్ము [illegible] ♦ [illegible]

[illegible] ♦ [illegible]

మా [illegible] ♦ [illegible]

గుండు [illegible] ♦ [illegible]

ప్రాణేశ్వరా, [illegible] కాంతామతి యిదియె, నాథా [illegible] మానావశము గాక "యూహమాన [illegible] గలదు.

ఆపైని నీయిష్టము" అని నుడివి నాపాతివ్రత్యము నుగాపాడ గోరా యీ యుపమానములనుండి మీకొఱకై జూచుచుంటిని. నేటి కాదినము లు గడవగలదు. ఇంక మీరు వచ్చుట కల్లయని దుఃఖించుచుంటిని. నా పుణ్యవశముచే నేడు మీ సుందరవదనారవిందముఁ జూడ గలిగించు భాగ్య మబ్బినందుకు సంతసించితిని.

పతి—అయ్యో! కాంతామణీ! నీకీ నిర్బంధము నుండి దాటు టెట్లు? నన్నుఁ గూడ జెల్లు.

కాంతా—ప్రాణేశ్వరా! నేనొక్క టిఁదెల్పెద వినుడు. నేటి సకీర్తము న నిశ్రేణిసహాయముననే మీ చెంతకుఁ జేరెద. కావున మీ రిందే శయనింపుఁడు మౌనము ధరింపుడు. ఈజాడ నెవ్వరు గ్రహించి దెలిసిన కార్యభంగము కాగలదు. ఇక శయనించుడు.

పతి—ప్రాణేశ్వరీ! మఱచెదవేమో.

కాంతా—ప్రాణేశ్వరా! మీకొఱకె దరి గూర్చుచున్న నేను మఱతునా, ఇంక నిదురింతునా!

పతి—[శయనించును.]

కాంతా—[స్వ] నేటి నానోము ఫలించినది. నా పతివ్రతము ధన్యమైనొందినది. నే కృతార్థురాలనైతి. పతులకంటెఁ బడకుండ నీ వర్షరాత్రి యిందుండి నా నాథునిఁ గూడి మార్గముఁ బట్టెదగాక

[ప్రవేశము దొంగ.]

ఇయ్యాలకి మూడురోజులనించి యూడదిరిగినా యేం లేదు! కారణం యేందో తెల్లు అన్నెంపున్నెం యెఱగ అంకాళమ్మను పోలేరమ్మను గంగానమ్మను, మాలచ్చుమ్మనుఁ అంకమ్మను మరిగెత్తె పోతరాజును అందఱికి మొక్కే. ఎత్తుండాను సెను మొబ్బేటకొచ్చి యన్నడీట్లా వూరికె మోసేదబ్బా యీ మూడ రోజులనుంచి ఓరి మొగం సూత్తుండానోగాని మొబ్బేట దొరకటంలేదు అసలు సేను

దొంగల్లోమొనగోణ్ణి, నే పుట్టిన గడివెలసువంటిది, మిట్టమద్దేల జాంపొద్దుకాడ, పొద్దుకూకేల, జాంపొద్దుపోయి మరిగత్తేఅద్దంరేత్తిరి కాడ నిద్దురమత్తులో అమాసనాడుపుట్టేను. అమాసనాడు పుడితే మంచి దొంగతనం అబ్బబద్ది. అమ్మనాోడు. ఇయ్యాల శ్రద్దవతని యేదు కొనిమొబ్బేటకెల్తా. కీర్తన.

గంగానమ్మా! పోలేరమ్మా! కరుణించ్చీనన గావుమమ్మా॥ గం ॥
ఆరుకాళ్ళాజీవమిప్పుడె-యరవగాను బలియుసితా
ఊరియున్నా కల్లుదెచ్చి-వారబోతు తల్లిరో! ॥ గం ॥
వొంగివొంగీ కన్నమేచి♦ఒకుచుకోత్తా చొమ్ములన్నీ
దొంగతనానికియెల్తా-తోడురావెతల్లీ!...॥ గం ॥

ఇంకాపోతా, ఈమేడకే కన్నమేత్తా(పోవుచు ప్రతాపసేనుని జూచి)ఈడోడో పండుకుండాడు. ఈడికాడ యేమున్నా ఆశపాటు సూసుకుందాము. (నెత్తిపై గుడ్డదీసి విచ్చిచూచి)ఛీ! యదవనాయాలా! అంతా సినిగిందే? (చూచి) ఓరిబాబో యీడోడో సన్నాసోడు. ఛీ! యీడిమొగం సూడగూడదు. దరిద్రివెదవ. యీమేడకియ్యాల బొక్కెడతా. (కన్నంవేసి అందు కాళ్ళుపెట్టును తేలుకట్టును.)


—♦ కీర్తన ♦—

తేలుగుట్టింది అబ్బ తేలుగుట్టింది—నల్ల తేలుగుట్టింది—ఆహా తేలుగుట్టింది
తేలు పాడుగాను బాగ-కాలికిగుట్టింది అబ్బో-నల్ల తేలు గుట్టింది-
నన్ను తేలుగుట్టింది
వజ్రిమేళ నేనులేసి -వొచ్చానోపోడుగాను- తేలుగుట్టింది
అబ్బా తేలుగుట్టింది-నల్ల తేలుగుట్టింది— హా। తేలుగుట్టింది ॥

కాంతా—(చప్పటులు గొట్టి) ప్రాణేశ్వరా! ప్రాణేశ్వరా! మాటలాడక యిటురండు. నమ్మయి మీరినది.

(అన దొంగ చెంతకుబోవును. కాంతామతి మేడగదలోనకుబోవును)

(యవనిక జారును.)



శ్రీ

కాంతామతి

చతుర్థాంకము

ప్రథమరంగము.—అడవి.

[ప్రవేశము దొంగ, వాని వెంట కాంతామతి]

దొంగ—(అరణ్యమధ్యమున నిలచి మాటలాడకుండును.)

కాంతా—ఏమిది. నా నాథుఁడేయని మోసపోతినే! అయ్యో! యెంత గ్రహచారము. (అని వణుకుచు దొంగనుజూచును.)

దొంగ.—(కదలకుండ గ్రుడ్లువిప్పుచు నిలచియేయుండును.)

కాంతా—(భయముతో) అయ్యో! ఇది యేమి? నా ప్రాణేశ్వరుడని నమ్మి మోసపోతినే! హా! నా కులదైవమా! ఇంకను నాకడ గండ్లు గట్టుపట్టింపక బాధించుచుంటివా?

దొంగ—(పైకి తిగానేయుండును.)

కాంతా—(భయముతో) నా మాటకు నల్లగ నోరు మెదలింగ గప్పట్టుచున్నది. ఇదేమైన మాయావిమృగమైయుండునా? అడవిమృగమైన యిట్లు నిలిచియుండును? కాదు కాదు. (పరికించిచూచి) అడవిమనుష్యుఁడైయుండునా? అడవిమనుష్యుఁడైన నాకారము హేయముగనుండదా? ఆ గుర్తించితిని. కొరవిదయ్యములు నల్లగ నుండునవియు, మాటలాడక మొద్దువలె నిలిచియుండునవియు మాతల్లిదండ్రులు నాచిన్నతనమున జెప్పియుండిరి. ఇదిగాక

అవిఘ్నముగ నిర్జనప్రదేశమందే యీ ధ్వనియు నడిగిరి అంచులనే యెవ్వరును సంచరించని యీ ఘోరారణ్యమునకు నన్ను రప్పించినది!

(దానిదగ్గరకుబోయి మరలజూచును)

దొంగ — [పైకీతిగనే యుండును.)

కాంత — అయ్యో! దైవమా! నాకింక తెరువెయ్యది? ఆదుగద్ది బారినుండి తప్పి చుకొని ప్రాణముల నిలుపుకొంటినిగదా యని సంతసించితిని ఇది భూతమో అడవిమనుష్యుడో ఇపుడిచట నుండి తప్పించుకొను నుపాయము దోచక మిగుల భీతిగొల్పుచున్నది [కుంచుపోయి వెనుకకేగును]

దొంగ — [పైకీతిగనే యుండును]

కాంత — [దొంగమోము జూచి] అయ్యో! ఆవలకు పోవుదమన్న నీభూతమును జూచినదిమొదలు కాళ్ళు వడకుచున్నవి భీతిగొల్పుచున్నది నాకేమియుదోచుటలేదు.

[అనిమెల్లగ నావలకు బరుగిడును లోన పెద్దధ్వని గల్గును]

దొంగ — కీర్తన

సిక్కేవు సిక్కేవులే - సక్కాని పిల్ల ॥సి॥

ఎక్కడికిపోతావు యేదవిసెప్పింకా—యెక్కైన నిన్నిడవనే పిల్లో

యెక్కైన నిన్నిడవనే

పెళ్ళిన్ను చేసుకుంటె వాళ్ళెల్లసొమ్ములెడత — కల్లంతతెచ్చి పోతనే పిల్లా ॥సి॥

సక్కాజత్తులమారి నావెంటపిల్లా సిక్కేవు సిక్కేవులే

పిల్ల పిల్ల పిల్లా సిక్కేవులే సక్కానిపిల్ల ॥సి॥

కాంత — [స్వ] ఏమిది వీడు సక్కముగ మనుష్యుడేయై యుండును

దొంగ— [స్వ] తొలింబరాగ నన్ను సూసిపేణేశా అన్నది నానంత సోగ్గావుండాగామాలున్ను కామి చెనాసోకు నాగాకు నాటేకు నన్ను మోయించి పేణేశా అంటా నాయెంబడి పడ్డది నానంత సోగ్గా వుండా గామాల్లు

[అని వికటముగ నవ్వును]

కాంతా—ఓరీ! నీవెవ్వడవు!

దొంగ—నేనే

కాంతా—నేనే యన యెట్లు తెలియును వివరముగ జెప్పుము

దొంగ— నేనే నంటే తెల్దు?

కాంతా—బాగుగానున్నది పోనీ నీవర్ణమేమి

దొంగ— నావర్ణము నీలవర్ణమే

కాంతా— సరి సరి అడవి మనుష్య దర్శనమునకు సరిపోయినది [ప్ర] వర్ణమనగా కులము తెలెసెనా?

దొంగ—అట్లా సెప్పరాదూ మరి మబ్బెటకులం

కాంతా— మబ్బేటకులమనగా నేమి సరిగా జెప్పుము

దొంగ—యహైా మబ్బేటకులమంటేను

కాంతా— నీవృత్తియేమి?

దొంగ— ఇదే

కాంతా— ఓరీ ఇంక నీతో ప్రవసంగము అధికప్రసంగముతో బనిలేదు.

దొంగ— ఇదిగో మరిగట్లై పేణేశా! అని నన్ను మోహించి నా యెంట బడి యిప్పుడేడకెల్తా నన్ను పెండ్లి సేసుకోవు?

కాంతా— [illegible] వలెనా ! [illegible] పెండ్లియే [illegible] [illegible]?

దొంగ— [illegible] నన్ను పెండ్లిసేసుకుంటా నాలేదా

కాంతా— ఓరీ! నీకొక్కమాట జెప్పెదవినుము [స్వ] కీయ వారినుండి
యెట్లుగా తప్పించుకొందును యేమియుదోచుట లేదే?

దొంగ— గోందర సెప్పు సెప్పు యింటాను.

కాంతా— పెండ్లిచేసుకొనుటకు నీకును నాకును భేదము గలదు,
అందుచే కుదరదు

దొంగ—బేదం అంటే

కాంతా— నల్లనిరూపుచే చూచుట కసహ్యముగ మలినవస్త్రముల
తోనుండు నీకెట్లుపెండ్లియగును?

దొంగ—నాకంటె సోగ్గావుండావేం యినిగో? మాటిను

కీర్తన

నల్లోడువతేను-నాణెమని అంతావు? నామాట యినయే పిల్లా
చక్కనిపిల్ల నామాటయినయేపిల్లా
హాయ్ హాయ్ చీరాము కెట్టుండెనే? చెప్పవేపిల్లా చీతమ్మ
యెట్టుండెనే!
పిల్ల పిల్ల పిల్లో కుక్కమూతి బెట్టుండెనే!

కాంతా— నీకునిజముగా పెండ్లి కావలెనా! అట్లయినపోతుగాఉండవ
లెను మంచిడ్రెస్సులు వేసికొనిబంధుసహితముగా రావలెను.

దొంగ—బందుచహింతం అంటే!

కాంతా—చుట్టాలతో గూడా

దొంగ—అట్లాగే పిల్చుకొత్తానుగాని నువ్వెల్లాయేమొ యెత్తే?

కాంతా—వెళ్ళుముగాని మంచిడ్రెస్సులతో గూడా రావలెను.

దొంగ—మంచియిలేయే నాకు

కాంతా—ఐన పోయిరమ్ము

దొంగ—యెల్తాయేమొ.

కాంతా—నే నెచ్చటికి పోయెదను నీకొఱకై యిచ్చటనే యుండె దను తీవ్రముగ రమ్ము

దొంగ—నువ్వెల్తాయేమొ ఇదిగో నీపేరేంది సెప్పుమరి?

కాంతా—రాజాధిరాజసార్వభౌమ ప్రతాపసేనదాజేంద్రుని దేవేరి యగు కాంతామతీదేవి

దొంగ—అబ్బో! అంతపెద్దదా? నాకు రాదు సిన్నదిసెప్పు?

కాంతా—ప్రతాపసేన రాజేంద్రునిభార్యా కాంతామతీదేవి:

దొంగ—బాబో యంకా పెద్దదే యింకోటిసెప్పు?

కాంతా—సరే కాంతామతీదేవి

దొంగ—ఊహూ! యింకా సిన్నది?

కాంతా—కాంతామతి

దొంగ—అదినాకు రాదే?

కాంతా—నేజెప్పెద పలుకుము కా ం తా మ తి (ఒక్కొక్క యక్షరము జెప్పను.)

దొంగ—పైరీతిగా బలుకును (కొంతసేపటికి వ్రేళ్ళు లెక్కపెట్టు కొని) గంత గంత గంత యికరాదు.

కాంతా—పోనీ యట్లనే పిలువుము

దొంగ—(స్వ) గంత గంత గంత యిదిగో యిదిగో వెల్తాయేమొ

కాంతా—నేనెచ్చటికి పెళ్ళను నీవుమాత్రముతొందరగారావలెను.

దొంగ—వెల్తుండ పోతుండ మల్లొత్త నూవెల్తాయేమొ.

కాంతా—అబ్బ! పొమ్ము నమ్మవ? నమ్మకున్న నీకింతియే.

దొంగ—వెల్తుండ పోతుండ నువెల్తాయేమొ అట్లాకాదు సగిరిగీసి వెల్తా (కాంతామతి సుట్టుగిరిగీసి ఉమ్మివేయుచు పోవ బ్రయత్నించ) యిదుగో! వెల్తా. బోతాను. వెల్లమాక. నా నిప్పుడే వత్తా. [నిష్క్రమించును.]

కాంతా.—అబ్బా! వీనిబాధపడలేక విసిగిపోతిని. వీనికిఁజూడ నవ్వు
ను. నాగతిఁ దలంచ దుఃఖమును వచ్చుచున్నది. అటు నిటు
జూచి) నేనింక యిందు నిలువఁ జనదు. మరల నా మాయానందు
రాఁగలఁడు వాఁడు రాకయున్న వేరొకమార్గమునఁ బోయెద
హా! దైవమా! ఎట్టి ఇక్కట్టుల, బెట్టుచుంటివి?

[పునఃప్రవేశము—అదే స్థలమున దొంగ, వానిబంధుగులు మేళముతో]

1. అన్నా! మావదినేదీ?

2 మామా! మా అత్తేదీ?

3 బావా! మాఅప్పేది?

4 తమ్ముడా! మఱదఁలేదిరా?

దొంగ—హాహా! ఉండదిలే అరవనూకండర,

(బంధుగులందఱు కలసి పాటలు పాడుచు పంచరంగులు చెల్లి ముఖ
మునకు శరీరమునకు రాచెదరు)


1 అన్నా మావదినె యెక్కడనున్నదో తీసుకురా?

దొంగ—అల్లదిగో! ఆపొదసాటున కూకోబెట్టి. సెయ్యిపట్టిలాక్కు
రా. పో.

1 (పోయి చూచివచ్చి) ఎల్లిగ ఎల్లిగ పుల్లిగో! అత్తా వుత్త
దేరో దొంగదవా. మన్నకూడ తీసుకొచ్చావు (అని కొట్టి
నిష్క్రమింతురు.)

దొంగ—గంతా! ఓగంతా! (అని యేడ్చుచు) నీ తల్లెన్ను
చిగ్గొయ్య. హాయిమాటలు సెప్పి మంచిదాన్ను వేసుకురావు
మని సెప్పకూడల్లే? నిన్ను యాడికిబొయ్యావో పట్టుకపోయ్యావం
టే నేదొంగనవా? నాగొల్లెసెప్పి నేనా గుల్లారాల్ని సేసుకొత్తా

(నిష్క్రమించును యవనిక జారును.)



కాంతామతి

పంచమాంకము.

ప్రథమరంగము — అడవి మధ్యభాగము.

[ప్రవేశము కాంతామతి, విషాదముతో]

(అనుబంధము 15)

అయ్యో ! నేనెంతపాపురాలను?

చ. వెలయఁగ మున్ను దంపతుల ♦ వీడఁగ దెంపులుపెట్టి యట్టిభూ
తలమున నట్టిపాపఫలి ♦ తంబుగ నే నను భావ్యమందితిన్
నిలువఁగనీడ లేక మరి ♦ నీళ్ళును, గూడును లేక సర్వదా
యిలఁ జరియించుచుంటి నిఁక ♦ నింతలు జన్గునటం చెఱుంగనే.

కట్టా! దైవమా! ఇంతవరకు మువ్వరచేఁ బడరాని పాట్లుపడితిని. ఇఁక ముందైన నాకష్టములు గట్టు పట్టునా! ఏమి నావెడగు? నాయట్టి నిర్భాగ్యరాలికి గష్టములు తొలఁగునా ? కల్ల, నేఁ ధన్య రాలనే యైన నాపతిచేతనే యుండుదానఁగదా ? ఇట్టికష్టముల కేల లోనౌదును,

గీ. భాగ్యహీనను గాఁబట్టి ♦ పతిని వీడి
కుంది కృశియించుచుంటి నా ♦ డెందమందుఁ

గడకటా। కానసముల నా ♦ కంజజాతు
డుండుమనివార్సెఁ గాఁబోలు ♦ నొప్పిదముగ
మూఁడుపంక్తుల నుదుట న ♦ మ్మోదముతోఁడ

హా। ప్రాణనాథా। నీసుందరవదనారవిందము జూచుభాగ్య మీజన్మమున నిర్భాగ్యరాలనగు నాకుఁ గలదా? కల్ల. మందభాగ్య రాలనగు నేనెట్టిపాపముఁ లొనర్చితినోగాని ఎందుఁ జూచినను అన్నియు నశుభములే, ఎందుఁ బోయినను అన్నియుసంకటములే. ఇంక నేనేమి సేయుదు? హా। ప్రాణేశ్వరా, నీప్రియకాంతను కావరావా

ఉ. నాథుని మెట్టినిల్లు మరి ♦ నాతలి తండ్రిల సోదరాదులన్
మోదముగూర్చు నాసఖుల ♦ ముచ్చటలాడెడు రాజకీరముగ
నాదయివంబు జాలక న ♦ హా। విడనాడి యహర్నిశంబులీ
బాధలనందనాయె? నిఁకఁ బ్రాణము ♦ బోదుగదాయె। దైవమా

హా। నిర్భాగ్యరాల నిర్భాగ్యరాల (ముందునడచును)

[ప్రవేశము రాజకుమారులు ఇద్దరుఒకవైపున]

1 మిత్రమా। నీకన్న నెక్కుడు మృగముల నేనే సంహరించితిని.
2 ఇట్టి యసృతము లాడకుము. ఏనామృగములతోఁడఁ బరుగిడఁ జాలకుండుటచే ప్రతిమృగమును నేనుగదా కోలంగూల్చినది?
1 వీటికేమిగాని అటుఁజూడుము.
2 ఔరా! ఏమి దాని యొయ్యారము? నామనము తత్తరించు చున్నదే?

మ. అరవిందంబులు జూడు కన్నవలు నీ ♦ లాభ్రంజనా ముఁగురుల్
శరదిందుప్రతిబింబమా ముఖమరే! ♦ సర్వాంగ సౌందర్యముగ
యరరే। వర్ణనసేయజాలన—బళా! ♦ యీయింతి సింగారముగ
ధరలో నెవ్వతెకైన నుండెనే?సఖా ♦తథ్యంబు నూహింపుమీ.
1 మిత్రమా!ఏమీ దానిసోయగము ? ఔరా! ఎంతవన్నెలాడి

సీ. కమలజారికిఁగళం ♦ కము గలదంచని
యెకసక్కెమాడునీ ♦ సఖుఁడువోలు
నంబుజంబునకు సో ♦ యగమస్థిరంబని
నిరసించు నీకాంత ♦ నటు గనులు
కుందకుట్మలములు ♦ కుదురుగా లేవని
యదలించు నీతవ్వి ♦ రదనపఙ్క్తి
జక్కవలాకృతి ♦ సరసంబు లేదని
సైగ జేయుఁ బొలఁతి ♦ స్తనయుగంబు
గీ. నిట్టి శుభరూపలావణ్య ♦ మింతులందు
జూచియుండను-జూడను ♦ జూడబోను
నీశుభాంగినిఁ జేపట్ట ♦ నిహాము పరము
గలుగు పురుషుల కరయంగఁ ♦ గలియుగాన.

సఖుఁడా! దానింమాటలాడించి చూతము రమ్ము. రమ్మ
(దాపుఁజేరి) చెలీ! నీ వెవ్వరిదానవు? ఒంటిగ నీఘోరాటవులందిమ్మ
రు కారణమేమి? నీమగఁడెవండు? సర్వముఁ దెల్పుము?
కాంతా—అన్నలారా! కర్మవశమున నీయరణ్యములఁ దిమ్మరుచుం
టిని. నావిచారణ మీకేల? మీమార్గమున మీరు పొండు
2 (కనుసైగజేయును.)
1 చెలీ! నీకథయెల్లఁ జెప్పక దాచితివి. కానిమ్ము. వంటయింటి
కుందేలువలె మాచేఁజిక్కితివి. ఇంకెందుబోగలవు?

[అనుబంధము. 16]

2 సీ. నిను బాసి నేనింక ♦ నిలువజాలనె బాల
కోరికఁ దీర్చవే ♦ కుందరదన!
1 కనకాంగి! నీ సీటు ♦ గన్గొన మదికి సం
తాపమాయెనికట్లు! ♦ తాళ లేకు!

2. సరసిజనేత్రి!సి ♦ సౌందర్యమారసి
సంత, గలకఁ జెంది ♦ తబ్జపాణి!
1. సతులనేక ల ♦ క్షితితలంబునఁ గంటి
గాని నిన్బోలిన ♦ కాంతఁజూడ

1. నీ మోవి చక్కెర రుచిజూపు ♦ ముద్దుగుమ్మ!
1. నీకుకౌఁగిట ననుజేర్చు ♦ నీలవేణి
2. మరునిదాడికి నోర్వనో ♦ మందయాన!
1! నన్నుగరుణించి బ్రోవవే ♦నన్నెలాడి!
1. కలికీ! మాకోరికఁ దీర్చఁదగినది నిన్నే విడుచుటల్ల. కావున నీవీ
కార్యమున కంగీకరించుము.

కాంతా—హరిహరీ! (చెవులుమూసికొని)ఎంతమాటాడితిరి?
శా. అన్నా! మీకును నేను సోదరిని మీ♦యంఘ్రుల్ దగ గొల్చెదన్
నన్నీరీతిని గోరఁగాదగునె? యు ♦ న్యాయంబుగానిట్లు, గా
మున్నన్ మీకిలఁ దోడబుట్టువులు లే ♦ రో? వారలిమ్మార్గమం
దున్నారా యది జెప్పుడీ? పిదపమీ ♦ రుర్వీశ్వరుల్ గారొకో
మీరు రాజవంశజులుగారా? ఏమోనబ్బ, రాచవారైన వారిలోనీత.
జ్ఞానహీనులుందురా? లేకేమి! కొందఱు వావివరుసలెఱుంగని పశు
ప్రాయులుగలరు. రాకుమారులారా! మీకీబుద్ధితగదు. మీతోడ్రివను
మీ పొందు: పాపము చాలశ్రమనుపడి మంచినీతినేర్పితిరి, మీకునీతి
జెప్పువారులేరా! మీపెద్దలకును నిదియే నడువడియా! ద్రోహు
లారా!

1. కాంతామణీ! వేయిమాటలాడువారముగాము ఎట్లయిన నంగీకరిం
పక తప్పదు, లేనిన్నఁ గుకొటమురీతి యని యెంచుము. ఇంక
జాగుసేయక లెమ్మా, ఆపొదరింటి కడకు పోవుదము

కాంతా—

గీ. పరసతుల [illegible] పాపమనుచు
చెప్పియుండరె? [illegible] జనులార!
యఘముగల్గును [illegible] నాయువు [illegible]
పొందు [illegible] నేగను [illegible]

2. ఇందువదనా? [illegible] యెందువ్రాసియుండి నది? [illegible] తెలివిహీను లెవ్వరో వ్రాసి నదిగాని తెలివిగలవారలు వ్రాసినదికాదు.

కాంతా— అవును. [illegible] తెలివిగలవారు. కను కనే యింక [illegible] లోకమున [illegible] కెవ్వ రైన తెలివిహీను [illegible] బోధించి మీ యంత [illegible] మీ [illegible] యశ మార్జింపుడు.

1. గీ. వానిమాట లేల? [illegible] మనుసకేల?
దేబ్బ నన్నింక [illegible] (పట్టుకొనబోవును)

1. వాని మాటల [illegible]
నన్నుఁ [illegible]

(పట్టుకొనబోవును)

కాంతా—నన్ను వివాహమాడుము. [illegible]

1. తన్వీ నన్ను జేపట్టుము. [illegible]

కాంతా—(స్వ) [illegible] నన్ను భంగపెట్ట నెంచికే! కానిమ్ము, [illegible] దప్పించుకొను [illegible] (ప్ర) [illegible] మీకు నిజము [illegible]

1. నాకుఁ గావలెను.

2. నాకుఁ గావలెను. (మొదటివానిని నెట్టును)

కాంతా—రావగున్నలారా! మీరు పిన్నవయస్కులు. నేనన్నన్నో పెద్ద వయస్కురాలను మనలకు వైవాహికం బెట్లు పొసగును?

1 కాంతా! నీకన్న నేనే పెద్దవాడను చూడుము.

[అనిమీసమును జూపును]

2 తరుణీ! నీకన్నను వీనికన్నను చాలాపెద్దవాడను నీవు విచారించి మరి కేలుబట్టుము [మొదటివానిని నెట్టివేయును]

కాంతా—ఔను! మంచియుక్త వయస్కులు నాకు లభించిరి అతఁడు బాలుఁడు నీవువృద్ధుడవు మంచిదాంపత్యము మీతోటిదాంపత్యము గదు సౌఖ్యముగ నుండును చాలు చాలు పొండు. [సోవఁబోవుచు రాకుమారు లడ్డమువచ్చి నిర్బంధింతురు]

కాంతా. [స్వ] పిరలనింక కటోపాయమునదప్పించుకొనవలయును. [ప్ర] యువతులగు నో పీసలారా! మీరు నిజముగ నాపై ప్రేమయున్న నేనొక్కటి జెప్పెద అందుల కంగీకరించి మీరట్లొనర్పవలయు అట్లు జేలెదరా?

1 అట్లునే జేసెద

2 నీయిష్టముగునట్లు నేమాందు జేసెద

కాంతా—అట్లయిన ముందు మీదుస్తులింకుంచుడు.

1 2 ఇదిగో! ముందునావి ముందునావి [విడిచికిందనుంతురు]

కాంతా—ధనుర్బాణములగూడ నిందించుడు

1 2 ఇదిగో! ముందునాది. ముందునాది. [ధనువులుగూడ క్రిందఁ బెట్టుదురు]

కాంతా—ఇంకవినుడు నన్ను బెండ్లాడఁదలఁచుకొన్నది నిజమేగదా?

1 2 నిజము. నిజము

కాంతా—అట్లైన వినుడు ఈశరమును రివ్వున వేసెదను దాని ముందుగ నెవ్వరుదెచ్చిన వాని జేపట్టెదను ఇదిగో బాణము విసరుచుంటిని (బాణముఁ దీసికొని ఒకవైపునకు విసిరివేయును రాకుమాళ్ళు పర్వులెత్తుదురు) మొన్నబుట్టి నిన్నే కన్నులుదెరచిన వారికిఁగూడ భార్యగావలసివచ్చె కనుకనే లోకమెల్ల యుస్తవ్యస్థలు వ్యాపించినానాట క్షీణించి కడకు మృతులగుచున్నారు తమ దేహా కటుత్వము లెంచుకొనక సంచరించు నిట్టి మూర్ఖులగతు లెట్లుండవలెనో యట్లనేయుండుచు మరచినాను ఆమూర్ఖులు రాకమున్నె యీ దుస్తులను ధనువులనుధరించి పురుషవేషమున ముందుమార్గము బట్టెదం

దుస్తులను ధనువును దీసికొనిపోవును

పుః పరివేశము రాజకుమారులు అదేస్థలమున

1 చూచి అన్నా ఎంతమోసగించినది ఎన్నో నమ్మికల జెప్పి నమ్మించుటయగాక దుస్తులను ధనువులుకూడ గొనిచనెనే కనుకనే స్త్రీజాతిని విశ్వసింప దగదనియు కంతను గోసినను నమ్మరాదనియు పూజ్యులగు పెద్దలు నుడివియుండిరి.

2 అన్నా ఆకాంతను వెదకి నీవే జేసికొమ్మా

1 నాకేమియువలదులే నీవే జేసికొనుము

2 అన్నామనగతిపెండ్లిచలెనే యున్నదిలే మనదుస్తులతో సహా గైకొని పోయినది ఇంక వనమెట్లు పురములోనికిబోదము దుస్తులులేక పురమున జేరితిమేని చూచువారెల్లరు మనల వింతగజూచుటయగాక దుస్తుల నెందోగోల్పోయిరని గొల్లు పెట్టెదరు కాన నెట్లైనయీకాంతారమందు నాకాంతను నెమకుదము రమ్మా

1 అన్నా మదాంధకారముచే మన కాంతలను గోరుటచేతనే గదా మన కిట్టికష్టములు గల్గినవి. పరనారులను గోరుట పాపమనినుడివియే యుండినది పాపమా మోహ మేమియు లేదు అన్నా ఆపాపమిప్పుడు మనపై పరిణమించినది ఇకను మనము పుల దెచ్చుకొనుటకై యీనాటిపోయిన మార్గము బట్టి పోవుదమురమ్ము మన గృహాచారములకు యిన్ని జేసినది కే

సమర్పించుచు యవనికజారుచు.

ద్వితీయరంగము ఉద్యానవనము.

(ప్రవేశము — కాంతామతి పుష్పశయ్యయందు శయనించి] పుష్పములగోయుచు చంద్రరేఖ కొందరు చెలికత్తెలు ఒకవైపున

అనుబంధము 17

చెలి — సఖీ! చంద్రరేఖా! నీమనసుకు వచ్చిన పురుషసింహుడు నేడు గదా లభించెను! అయ్యో! లతాకుంజములచేత శయనించి యుండిన సౌందర్యమూర్తిం జూచితివా? ఆహా! ఎట్టిసుందర వదనారవిందము?

చంద్ర — (చూచి) ఔనే చెలీ! ఇదివరకెందరో రాజకుమారులం జూచి యుంటినిగాని యిట్టిసౌందర్యమునకు నిక్కముగ నవమన్మథాకారుని గాంచజాలనైతి? ఔరా! ఏమి వీని. సౌందర్యము

[అనుబంధము 18]

ఉ. కంతునికంటె నైషధుని ♦ కంటె వసంతసుతుంటె సోమునీ
కాంతునికంటె దస్రసుతుని ♦ కంటె గుణాఢ్యుని పట్టికంటె బా
కాంతకసూతికంటె ఱల ♦ తాక్ష్యసహోదరు మన్మథు, మేదినీ
కాంతుఁడటంచు నాకు చెలి! ♦ కాంచెలుగత్తెన వేయునేటికిన్"

చెలీ !

ఉ. "వీని ముఖంబు చందురుని ♦ వెన్నెలఁ బారఁగఁ జేయుచుండగా
వీని విలోకనంబు లర ♦ విందములన్ ముకుళింపజేయుగా
వీని భుజద్వయంబు ఫణి ♦ వృద్ధుని నొదలంపఁ జేయగా
వీని విలాససంపద త్రి ♦ విష్టపసన్నుతమౌట చిత్రమే?"

మరియు,

క. "చిందమ్ముల కుందమ్ముల
కందమ్ముల గెల్చువీని ♦ గోరద కచముల్
కెందమ్ముల కుందమ్ముల
చందమ్ముల దనరువీని ♦ చరణము లెన్నన్,"

చెలి—రమణీమణీ! చక్కగా వర్ణించితివి. నీవు చెప్పినట్లన్నిలక్షణము లచే విలసిల్లుచుండె. ఈతఁడే నీకుఁ దగినపురుషుఁడు.

చంద్ర—కాంతా ! ఈతని యాకృతి చూడ మోహసముద్రమున మంచుచున్నయది. ఇంక నీమోహము నేభరింపఁజాల. ఇటు దిలకింపుము.

సీ. "వదనప్రభూత లా ♦ వణ్యాంబుసంభూత
కమలంబులన వీని ♦ కన్నులమరె
నిక్కివీనులఁ దోడ ♦ నెక్కసక్కెములాడు
కరణి నున్నవి వీని ♦ ఘనభుజములు
సంకల్పసంభవా ♦ స్థానపీఠికవోలె
వెడదయై కనుపట్టె ♦ వీని యురము
కరిఁ ఘటించు జిపుళ్ళ ♦ పైనెత్తివాకిన
రీతి నున్నవి వీని ♦ మృదుపదములు

గీ. నేరకేటియసల్ దెచ్చి ♦ నీరజాప్తు
సానబట్టిన రాపొడి ♦ చల్లిమెదిపి

వదను సుధ నిడిచేసెనో? ♦ పద్మభవుడు
వీనిఁ గాంచఁగన్నఁగలదె? యీ ♦ మేనికాంతి."

[కాంతుఁడు మేల్కాంచి]

కాంతలారా! మీరలెవ్వరు? మీనామమెద్ది? ఇందురాగతమేమి?

చెలి—ఆర్యా! ఈమె కళింగాధీశునిపుత్త్రి. చంద్రరేఖ. మే మామె యనంగుసఖులము. వనవిహారార్థమై యిందువచ్చితిమి. మీనామమెయ్యదో? స్థానమెయ్యదో? కులగోత్త్రములెవ్వియో? సెల వీయ వేడుచున్నారము. మీకుఁ గళ్యాణమగుఁగాక.

కాంతు—(స్వ) ఏమి! యీచెలి యిట్లు భాషించుచున్నది? (ప్ర) కాంతా! రాట్కులసంజాతుఁడ. కుంతలపురీశుని పుత్త్రుఁడ.

చెలి—దేవా! తనునామమ్ముం దెలుప ప్రార్థించుచుంటి.

కాంతు—నాకులగోత్త్రనామము లనుగుచుంటివేల? నాతోడ సంబంధ మొనర్చెదవా?

చెలి—(నమస్కరించి) దేవా! యాగ్రహింపకుడు. ఒక మనవి గలదు మీరంగీకరింతురేని యుగ్గడించెద.

కాంతు—అంగీకరింపఁదగినదైన నంగీకరించెదను.

చెలి—(చంద్రరేఖనుఁ జూచి కన్ను గీటును.)

చంద్ర—ఆర్యా! ఈకళింగపురాధీశ్వరుండగు మాతండ్రి ముదుసలి యగుటచే రాజ్యతంత్రము కుశలముగ నడుపదగు రాకుమారుఁడు లభింపమింజేసి సంతాపమందుచుండె మరియు నా—

[తలవంచి సిగ్గుపడుచ.]

కాంతు—తరుణీ! లజ్జించెదవేల? యిదిలజ్జించుటకదనా! చెప్పదలఁచిన దానిసాంగముగాఁ జెప్పుము. ఇందన్యులెవ్వరుండిరి!

చెలి—అయ్యా! ఈరాజ్యభారమును మీభుజస్కంధముల నిడుకొని యీయామెను వివాహమాడుమని యీయామె కోరిక. మీరిందుల కంగీకరించి యీయామెచేఁ జేపట్టవలయును.

చంద్రి—[చెలికత్తెను చాటుచేసికొని] భూజానీ ఇదియే నాకోరిక ఇంకనాముద్దుచెల్లించి నాకును యీ కళింగరాజ్యలక్ష్మికిని నాథులగుదురుగాక యని ప్రార్థింపుచుంటిని.

కాంతు—సఖీ! నీకోర్కెయందొండు తీర్చెదను రెండవదాని యర్ధసంవత్సరమునకుగాని దీర్పజాల, మన్నింపుము

చంద్రి—ఆర్యా! ఇట్లుసెలవీయదగునా! మీరిప్పట్లు దీర్పగల్గిన కార్యమెద్దియో సెలవీయవేడుచుంటిని.

కాంతు—కలికీ నీతండ్రి వృద్ధుడగుటచే రాజ్యభారము మోయజాలకుండెనని పల్కితివిగదా కాన ప్రస్తుతమందీరాజ్యరమకు నాయకుడనై ప్రజాపాలనము జేసెదను గాని యారుమాసములవఱకు నిన్ను బరిణయమాడజాల.

చంద్రి—కారణము సెలవీయ వేడెద

కాంతు—ఏమని చెప్పుదును ప్రియకాంతావియోగము సంభవించుటంజేసి యీాగడు వుజెప్పితిని

చంద్రి—కాంతావియోగము మీకెట్లు గల్గె

కాంతు—కాలవశమున ఘోరాటవుల ద్రిమ్మరుచున్నడనందు ప్రియకాంతను గోల్పోయి యొద్దెస నున్నజాడ కనుగొందమని యిట్లు ద్రిమ్మరుచుంటి కానిమ్ము నీకోర్కెదీర్చ రాజ్యపాలన జేయుచు నిందేయుండి నాకాంతను వెదకదగు వారింబనిచెద

చంద్రి—చిత్తము తమదయ.

చెలి—అమ్మా చంద్రిరేఖా చాలా జాగైనది రమ్ము పోవుదము:

చంద్రి—ఆర్యా పురమునకు దయచేయుడు

కాంతు—మంచిది పోదము

చంద్రి—రండుపోవుదము [అందఱు నిష్క్రమింతురు]

యుపనికజాయను.

తృతీయరంగము—రాజాస్థానము

[ప్రవేశము—కాంతుడు ఆసీనుడై]

రాగావతారసీసము

ఆహా యేమినాగతి

సీ. శంకరాభరణంబు ♦ జగతిభారముదాల్చు

రీతి భూభారమే ♦ రీతిమోతు

మోహనాకార నీ ♦ ముద్దుమోమును జూచు

భాగ్య మెప్పటికల ♦ భ్యాంబుగల్గు

భూపాలచంద్రియా ♦ పాపపుర్ధియట్ట

కష్టముల్ పాల్ జేసె ♦గాదెనన్న

కన్నడయేల నర్ ♦ గాచిరక్షించుట

కిది మంచిసమయ ♦ మి కేలజాగు

గీ. తోడివారలుజాల సం ♦ తోషవార్ధి

నోలలాడుచునుండిరి ♦ యోసరిలక

నోలిమిక మీపదంబుల ♦ నోలగించు

భాగ్యమబ్బునొ లేదొ ♦ యీపాపికింక

ఆహా నేనెట్టి నిర్భాగ్యురాలను ! పడరాని యిడుముల బడినేటికి కపటవేషధారినై కాంతుడనుపేర కాలము గడుపుచుంటి నాకపట కృత్యమెఱుంగక చంద్రరేఖ తన్నువివాహ మాడుమని జల్కుచున్నది. ఆమె సుందరవదనారవిందముగాంచినపుడెల్ల లజ్జించుచుంటి నేజెప్పిన గడువు సైతము తుదముట్టవచ్చినది నాప్రాణకాంతునిజాడ యెందును గాన్పింపదయ్యె ఇంక నేనేమిసేయుదాన నాకింక దిక్కెయ్యది

లక్ష్మీవల్లభా లోకనాయకా ఆర్తజనశరణ్యా ఇంకనా నాథుని నామంజూపకున్న నాప్రాణముల బాయుదాన ఓజనార్దనా

కంసమర్దనా ! పతిభిక్ష పెట్టినట్టి గజేంద్రవరదా ? గరుడసైంధవా! వైకుంఠవాసా! దిక్కులేని నాయందు కృపాదృష్టి నుంచవేగదా దిక్కు? పుండరీకాక్షా! [illegible] ([illegible]) [illegible]రా!

[ప్రవేశము, సేవకుడు]

అయ్యా ! సేవకుడు

కాంతు— ఓరీ! నీవింక కారాగృహము చెంతనే జని యా కారాగార కుడ్యముపై వ్రాసిన చిత్రపటముం జూపి యెవ్వరైనను దుఃఖించినను మోహించినను పశ్చాత్తాపము జూపినను వారి నెల్లర కారాగృహమునందుంచుము. ఇదిగో నాయాజ్ఞ! జాగ్రత, మరచితివి. ఎవ్వరేని మహానుభావులు వచ్చిన వారిని సన్మానించి యుచితాసన మొసంగుము.

సేవ— చిత్తము. (నిష్క్రమించును.)

కాంతు— నేనించుకంత విశ్రాంతి పొందెదను.

[నిష్క్రమించును. యవనిక జారును.]

తురీయరంగము — కారాగృహము.

[ప్రవేశము :— సేవకుడు [illegible]]

రాజులయెడ సేవకావృత్తి మిగుల కష్టతరము. "కోపము వచ్చిన వారికి చంపుదురు. లేనిచో నాకే చంపుదురు" అన్నట్లు ఎల్లరను చావే? ఆజ్ఞ! "ఈ చిత్రపటముచూచి విచారించువారిని కారాగృహమందుంచ"మని ఇచటికి నేను వచ్చితిగాని యింతవరకును జూచి దుఃఖించినవాడొక్కండు లేడు. ఇంకను [illegible] వచ్చి [illegible] నా [illegible] నేనెంతకర్తినా

(ప్రవేశము—ఉత్తమశీలుఁడు)

(అనుబంధము 19)

(చిత్రపటముఁగాంచి) హా! తరుణీ! కాంతామతీ! మోసపోయితినే ?

సేవ—ఎవరునీవు?

ఉత్త—నేను వైశ్యుఁడను

సేవ—(ఈపటముఁజూచి)యేల దుఃఖించెదవు?

ఉత్త—అయ్యా? ఈమె యిప్పుడేఁగున్నయది!

సేవ—కావలెనా, చూపెదరమ్ము. (అని కారాగృహమునందుంచును)

[ప్రవేశము—దుష్టబుద్ధి]

(అనుబంధము 20)

(చిత్రపటము గాంచి) హా, కాంతా,

సేవ—ఓయీ, నీవెవ్వఁడవు?

దుష్ట—నేను క్షత్రియుండను.

సేవ—ఈపటముఁజూచి యేల దుఃఖించెదవు?

దుష్ట—ఆమె నాభార్య అందుచేత,

సేవ—ఐన యామె నీకిప్పుడు కావలెనా ?

దుష్ట—అయ్యా, యెందున్నది? కావలెను. చూపితివేని నీకు పారి తోషికమొసంగెద.

సేవ—అటులైనరమ్ము. (కారాగృహమునందుంచును)

(ప్రవేశము—దొంగ.)

[అనుబంధము 21]

ఆ, గంతా, గంతా,

సేవ—ఓరీ, ఏలయేడ్చెదవు?

దొంగ—గంత, నా గంత

సేవ—నీకాగంత కావలెనా?

దొంగ—ఆ. కావాల, ఏదీగంత !

సేవ—ఐనరమ్ము (అని కారాగృహమందుంచును.)

[ప్రవేశము—రాజపుత్రులు)

అనుబంధము [22]

(చిత్రపటముగాంచి) హా తరుణీ మమ్ము మోసముజేసి యెందుంటివి

సేవ—ఎవరుమీరు

1, 2 మేము రాచబిడ్డలము

సేవ—ఈపటముంజూచి యేల దుఃఖించెదరు

1 2 మాకీకాంత గావలెను ఎందున్నది

సేవ—నిజముగ గావలెనా

1 2 కావలెను

సేవ—ఐనరండు (అని కారాగృహమందుంచును)

(ప్రవేశము—ప్రతాపసేనుడు సన్యాసివేషమున)

అనుబంధము 23

హా, ప్రాణేశ్వరీ ఎందుంటివి (చిత్రపటముంజూచిదుఃఖించును

సేవ-యతికులేంద్రా నమస్కారము ఇయ్యదితాసనమలంకరింపుడు.

ప్రతా—మంచిది (కూర్చుండును]

(ప్రవేశము కాంతుడుఒకవైపున)

కాంతు—(స్వ) ఈతని రూపలావణ్యములంజూడ నాకాంతునివలెగన్పట్టుచున్నాడు నిదానించిన సర్వముబయలుపడును [ప్ర] తాపసేంద్రా వందనములు ఇచుక విశ్రాంతిజెందుము సేవకా ఈపటంముంజూచి దుఃఖించినవారి నెల్ల కారాగృహమందుంచితివా (ఆసీనుండగును

సేవ—చిత్తము

కాంతు—ఐనవాండ్రవరుసగ దోడి తెమ్ము విచారించెద,

సేవ—ఉత్తము [ఉత్తమశీలుని వెలుపలకు దీసికొని వచ్చును]

కాంతు—ఓయీ నీవెవ్వఁడవు

ఉత్త—నేను బేరివంశజుఁడను.

కాంతు—ఈపటముఁ జూచి దుఃఖించిన కారణమేమి

ఉత్త—అయ్యా ఈమె నరణ్యమున నొక సేవకుఁడు విడిచిపోవుచుండ వానికి కొంతధనమిచ్చి యీయమ్మనుగొంటిని పిదపనన్నుం గూడుమని యీమెను నిర్బంధించ నామహాతల్లి నాకుబుద్ధి చక్కనినీతులఁజెప్పినది అంతనే నజ్ఞానమును విడిచి సుజ్ఞానముఁ బొంది, అయ్యా! నాధనమెట్లువచ్చునని ప్రార్థింప నామె వ్రేలినుండు యుంగరముక మొకటిచ్చి దీనివిక్రయించుకొమ్మని చెప్పినది అంత దానిఁగైకొని యొకరాజుసన్నిధికిం దీసికొని పోవ నాతఁడు గ్రహించి నాకు ధనమీయకయే బారదోలె, అంతనేను నాద్రవ్యము పోయెఁగదాయని మతిభ్రష్టుడనై జరించుచు నేటికిం గనుము జేరితిని ఇందాకిల్లి రూపపటంబు గన్పడ జూచి దుఃఖపడితిని ఇంతియెగాని వేరేమియును నేనెఱుఁగ.

కాంతు—మంచిది ఆవుంగరముయొక్క తెఱఁగు ఇంకు మీయభిప్రాయ మెట్లుగానుండె చెప్పవలయును

ప్రీతా—ఉతఁడు దరిద్రములోఁబొంది మతిభ్రష్టుఁడ నైతినని బల్కుచుండె అట్టినేదఱుగవచ్చునని నాకుఁదోచినది మఱియు నామెకు యీతనికి నేమియు సంబంధముగల్గినట్లు నాకు దోచకున్నయది

కాంతు—మంచిది ఓయీ నీవావలనుండుము సేవకా తర్వాతవానిం దోడ్కొనిరమ్ము

[సేవకుఁడు దుష్టబుద్ధిని వెలుపలకు దీసికొనివచ్చును]

కాంతు—ఓయీ నీవెవ్వఁడవు

దుష్ట—నేను రాజకులోత్తముఁడ,

కాంతు—నీవు రాజకులోత్తముఁడవా! ఐ నీవాపటముఁగాంచి దుఃఖించనేల ?

దుష్ట—ఆమె నాభార్యగాన—

కాంతు—[కోపముతో] నీచా! నిజముగ నీభార్యయేనా! సత్యము జెప్పుము. లేకున్న శిక్షింపఁబడుదువు. ఆమె యిందేగలదు. నీవసత్యముఁబల్కితివేని యామెనిందురావించి నిజమాగసి శిక్షించెద. జాగ్రత్త, నిజముగ్గడింపుము క్షమింపఁబడుదువు.

దుష్ట—(భయముతో) అయ్యా! నాభార్యగాను, ఆమెనాపట్టణమునకు వచ్చినది అంతనేనామెను నిర్బంధించి నాకోర్కెఁదీర్చుమంటిని. అందునామె యిట్లుబల్కినది. నేను గౌరీవ్రతము సల్పవలెను. అదిసల్పుట కారుమాసముల యారుదినములు జరుగును. అందులకనేక దానము లీయవలయు దానికగువ్యయము నీవొసగ్గిన నీకేలభించెదను నని చెప్ప నేనందులకు నాభాగ్యమున మంచిగల ధనమంతయు వెచ్చించి. పదునడి రాజ్యము సైతమితరరాజుల యొద్దనమ్ముఁజేసికొనఁగొని తెచ్చి యామెకడకుం బంపుచుంటిని. ఆరుమాసములు జరిగినవి. తరువాత నాకడదివ్యరూపవతియైనది ఆమెయు నాయారుదినములు జరుగకమున్నె యెందోపారిపోయెను. ఎట్లైన నామెదర్శనమైనఁ జేసికొందమని రాజ్యభ్రష్టుఁడనై యిట్లు దిగ్భ్రమణముఁజేయుచుంటిని. ఇ[illegible] దామెరూపపటంబు గన్పడ దాని జూచి దుఃఖించితిని. అంతి యెగాన వేరేమియు నెఱుంగ.

కాంతు—ఆర్యా! ఇతడు మీ [illegible] త్రమేమి? [illegible] నెలవా [illegible] గడు

చిత్రా—ఈతఁడును రాజ్యమును ద్రవ్యమును గోల్పోయి [illegible] చేసినంత నీచలేక [illegible] నాయభిప్రాయము

కాంతు— ఈతనివిషయమై మీకేమియు ననుమానము లేదుకదా ?
పరిత— ఈతనియెడ దోషమున్నట్లు నాకుదోచుటలేదు
కాంత— మంచిది. ఓయీ! నీవానలకుఁ బోఁవుము. సేవకా! తరువాత వానిఁ దోడ్కొనిరమ్ము.

(సేవకుఁడు దొంగను వెలుపలకుఁ దీసికొనివచ్చును.)

కాంతు— ఓరీ! నీవెవ్వఁడవు ?
దొంగ— నేనా! మచ్చేటగాణ్ణి.
కాంతు— అనగానేమి ?
దొంగ— దొంగతనమే ?

కాంతు— సఖీ పటమునుజూచి యేడ్చినదేందులకు ?
దొంగ— ఇదే నేనే దొంగతనానకి పోయేతలికి మేడమీదకూకొని పాడేశా! అన్నది. ఆమోయిన్నేను ఊఁ. అన్నా ఆమోయిని పైసించి రగొద్దింది. అప్పుడు నేనుమెల్లంగఅడియికితోవతీశా. ఆమోయిని అది నా యనకే వత్తుండది. అట్టపోయిఆట్టపోయి అడియిమద్దెకు తీసికెళ్లే. ఆమోయిని నన్ను పెళ్ళిచేసుకోమని కదలకుండ అడ్డంపొయ్యా. ఆమోయిని యేందేందోచానాచెప్పింది, అవెన్ని నాకు తెల్దు. పెళ్ళిచేసుకుంటావా లేదా! అంటటాదగ్గిరపోయా ఆమోయిని—

కాంతు— ఛీ! వెధవా! ఏంమోయని నీమొఖంమోయని.
దొంగ— ఆ. నీమొఖంమోయిని—
కాంతు— ఛీ! బుద్ధిహీనుఁడా! శరీరముదగ్గరనుంచుకొని మాటాడుము
దొంగ— మరిగత్తే ఆమోయిని— మరిసిపొయ్యా కూసేపుండు
కాంతు— ఊఁ, దగ్గరకుపోయినావు.
దొంగ— మరిగత్తే, ఆమోయిని నీకుమంచి డెరుసుల్లేవు. అమ్మేసుకు నిగామని సెప్పింది,ఆమోయిని నేనువమాయింటికెల్లి యీడెరుసు

తేసుకొని మావాళ్ళందరిని బిల్చుకొని బుకాయి గిక్కాయి తీసుకొని ఆడికొచ్చేతల్కి అదేదుండది! ఆమోాయిని—

కాంతు—[దెబ్బకొట్టి] ఛీ వెధవా! దబ్బున దేప్పి చెప్పుము.

దొంగ—ఆమోాయిని మావాళ్ళంతా నన్ను దొంగెదనా! దొంగ మాటలుసెప్తావామాకని తలొకదెబ్బాయేశారు. ఆమోాయిని నేను యెడుత్తుఅడియినిబడీవత్తాయుండా. యెక్తైయినదాన్ని పెళ్ళి సేసుకోవాలనె వావొచ్చి ఆగోడమీంద దానిబొమ్మ కనిపిచ్చే తలికి ఆమోాయిని యేడుపొచ్చ బోక్నిడ్చేటికి బాయదవ లొచ్చి నన్ను గట్టిగా పట్టుకొని నీకుదాన్ని యిత్తాంరామని సెప్పి ఆమోాయిని కిటికీలోకూకుండబెట్టరు. అంగులో యీవా ళ్ళంతా వుండారు అమోాయిని—

కాంతు—ఓరీ! తలనొచ్చుచున్నదిగజరా! యింక మాటలాడక అవ లుండుము. పొమ్ము.

దొంగ—అంతా సెప్పొన్నమరి—

కాంతు—[దెబ్బగొట్టి] ఆవలకు బొమ్ము జాగ్రత్త. [వసంతాచసేనుం జూచి] అయ్యా పీనిగూర్చి యేమి చెప్పెదరు!

వసంత—వీఁడు చోరుఁడగుటచే దరిద్ర్యాపేక్షవలన నిటు మాయలం బన్నిగాని వీఁడామెయందేమియు కపటమువలంబించి యున్నట్లు నాకు దోచకున్నంది.

కాంతు—మంచిది. ఓరీ! నీవావలకుం బొమ్ము. సేవకా! తరువాత వానిదెబ్బ్మొ.

[సేవకుఁడు రాజకుమారుల నెలుకలికిఁడిసకొని వచ్చును.]

కాంతు—మీారెవ్వరు?

1, 2—మేమి రాచబిడ్డలము.

కాంతు—ఇందేలవచ్చితిరి!

1, 2 అయ్యా! కొన్నిమాసములక్రిందట మేమిరువురము మృగయా వినోదార్థమై కానవభూమి కేగితివి. అచ్చోక తరుణింగాంచి ఆమెపై మోహముగల్గి యామెను నిర్బంధించితిమి! కానియా బిడ మాకెన్నియో నీతులు చెప్పినది. మేమామె నీతులు విశ్వసింపక యామె బోవు మార్గము నిరోధించితిమి. అంత నాయమ్మ యిట్లు బల్కినది. "రాజకుమారులారా! నేనొకటి చెప్పెద వినుడు. మీ యుడుపులిచ్చు విడిచిపెట్టుడు" అన మేమట్లు జేసితిమి.

కాంతు— మంచియుక్తి యున్నది. పిమ్మట

1, 2 పిమ్మట యీశరమును విసరివేసెదను. దానిముందు తెచ్చిన వారిని బెండ్లాడెదనని బల్కి శరమును వేగముగవిసరివేసెను. అంత మేమాశరము కొఱకై బర్వులిడిశరమునుగైకొనివచ్చు నరికి యామె మాయుడుపులను రెండవశరమునుగైకొని యెం దోజనినది. మేము దానిని గానక నగ్నులము గోల్పోయి పురము జేరుటకన్న యాకాంత యెందుగలదో నెమకి పార్థించి మరల దుస్తులగైకొనుట మేలని దలంచి మార్గమున జెట్టుయిచ్చటికిజేరి తిమి. ఇందాను రూపపటముగాంచిదుఃఖించితిమి, అంతమమ్ము కారాగారవాసులుగ జేసిరి ఇదియేగాని వేరెఱుంగము.

కాంతు— మంచిది అయ్యా ఇందులకు మీయభిప్రాయమేమి

పుత్రా— తొలుత వీరు మోహముచేసుపాపకార్యమునకు బాల్పడియు కపటోపాయమున నాకాంత దుస్తులుగైకొనిపోవుటచే కాంత లభింపకున్నను దుస్తులైన లభించిన మేలని దలచి యిట్లుగా నాకాంతకై దిరుగుచున్నట్టు స్పష్టమైనది. కానివీరికిని యా కాంతకును సంబంధమేమియు లేదని తేటబడినది.

కాంతు—మంచిది సంతసించితిని.

ఓయీ! బుద్ధిహీనులారా ధనమును గాంచదత చేకన్నమిన్న గానక పిన్న పెద్దలని యోచక వరన్నాదులని దలంచకపిట్టిగ గరుండు మీపు రమున కెవ్వరైన విధివశమ్మున వచ్చినవారిని నిర్బంధించి పాపమా ర్జింపక సద్బుద్ధిగల్గి మెలంగుండు. పిన్నతప్పు చేష్టలు మానుండు. కీర్తి సంపాదింపుడు. భరతమాతకు దుఃఖపెట్టకుండు. [పతితాపసేన నింజూ చి)అయ్యా! పిండరివలన నేలోపము లేదుగ సెలవిచ్చినారా॥

పతితా—ఏలోపమును లేదు.

కాంతు—యికనింటికి సెలవియ్యవచ్చునా!

పతితా—ఆ నిరాటంకముగ.

కాంతు—మంచిది. అయ్యా! లోకులకాంతుని గోల్పోయి యిట్టి కష్టములందిం కాలమునరల పాగొకొంటిని. మంగీకరింప నే మైన సందియముగ నా! ఉంటే చెప్పుము!

పతితా—లోపమేమియు లేదు. నిన పాతివ్రత్యమును గాపాడుకొనిన కాంత నేల నంగీకరింపకుండు. ఆమె నేను యంగీకరింపబడను

కాంతు—నాథా! నిరాహారంబులు లేక ఇన్నికష్టములందిన యీపుర మందేరి పురుషునిమాటలు గను పుచున్న నిర్భాగ్య రాలగు కాంతామణిని నేనే. ఇక కరుణింపుడు.

(అనుబంధము 24) (కాళ్ళపై బడును)

పతితా—(ఆశ్చర్యముగ) తిన్నా! నిజముగ నీవు కాంతామణివా?

కాంతు—నాథా! మీ సెలవయ్యెనేని పూర్వరూపముం జూపెద, స్త్రీరూపముం జూపును)

[పతివేషము చాలరిగించె, చెలికత్తె,] (ఒకవైపున)

కాంతా—సోదరీ! ఇట్టి యాశ్చర్యమును జూచెదనేమి? ఇంతకాలము నుండియు.

గీ. పురుషరూపంబు ధరియించి ♦ పుడమిఁ జేలి
కాంతుడను పేరఁ బరగి నీ ♦ స్వాంతము నపు
నంతసము గూర్చి యుంటిబల్ ♦ వింతగాను
చంద్రరేఖ సహోదరీ ♦ సంగతిదియె.

నే నారుమాస ములు గడపు చెప్పిన దీమహనీయుడగు నాప్రి యకాంతునికొఱకు మఱియు నే నిదివఱకు బడినకష్టములెల్ల నాచే నిప్పుడు విచారింపబడిన పంచమహాపాతకులననొప్పు నీయైదుగురివల ననే యిండ్రిం జూచితివా? నీచాత్ములు.

ప్రతా— ప్రియకాంతా! కాంతామణీ!

చ కలికిరొ నీగుణంబులను గన్గొనఁజేరక వేశ్యమాటలన్
యిల నిజమంచునమ్మి నిను ♦ యీడితి యొవకి మందబుద్ధినై
భళి యనలోకమెల్లరును ♦ బాగుగ రాజ్యము నేలి దుష్టులన్
లలనరొ శిక్ష జేసితివి ♦ లక్షణవంతులు జూచి మెచ్చగన

ప్రియా నేనొనర్చిన దుష్కార్యముల మనమునం బెంచక నన్ను గావుము.

కాంతా— నాథా! ఇట్టు మీరేమి జేసితిరి! ఇదియంతయు విధివశ మున జరిగినది. ఇందులకు మీరు చింతింపకూడదు మఱియు నీకోమలాంగి మీయమృతకరపల్లవముంబట్టి సుఖింప మీరాకొ ఱకై నిరీక్షించుచున్నది. ఈమెం జేబట్టికృతార్థురాలఁ జేయ ప్రార్థించుచుంటిని.

చంద్ర— ఆర్యా! నన్నును యీకళింగ రాజ్యలక్ష్మినిఁ జేపట్టి సుఖిం పవేడుచున్నదాన. (నమస్కరించును)

ప్రతా— రామామణి! నీకోర్కె నెరవేర్చ యట్లనే యంగీకరించెద లేమ్మా.

కాంతా—నాథా! 'శుభస్యశీఘ్రి'మ్మనునట్లిప్పుడే శుభముహూర్తము
గూడదాపుజేరినది గావున యింక జాగుసేయకుము సేవకా

[ప్రవేశము: సేవకుఁడు]

సేవ—సెలవు.
కాంతా—సత్వరంబఁ జని రెండుచిత్రాసనములందెమ్ము,
సేవ—చిత్తము [నిష్క్రమించును]

(పునఃప్రవేశము సేవకుడు కుర్చీలతో)

కాంతా—నూతనదంపతులారా! ఇయ్యాసనములలంకరింపుడు.
ప్రితా }
చంద్ర } [వాటిపై గూర్చుందురు]
కాంతా—[కర్పూరము వెలిగించి]

మంగళము

[లాలకన్


మానినులుభూస్థలిని ♦ మాన్యతగడించిప్రియ ♦ మంజులవచోమృతము
బూనుకొనిభర్తలకు ♦ బూజలొగి జేసియిల ♦ పుణ్యవతులయ్యెదరుగాతన్
జానలనుబూరుషులు ♦ సంప్రియుగ గైకొనియు ♦ జక్కగసుఖించెదరుగాతఁ
మానవతులైన రతి ♦ మారసములిద్ధరకు ♦ మంగళము మంగళమహాశ్రీ॥

గీ. ధాత్రియందు భరద్వాజ ♦ గోత్రియుతుడు
కరము గూడూరి వంశ్యుండు ♦ ఘనయశుండు
మల్లయార్యుని పౌత్రుండు ♦ పూజ్యతముడు
అరయ వేంకట శివకవి ♦ కాత్మజుండు
నిచ్చదీని రచించె గో ♦ టీశ్వరుండు.

(యవనికజారును)

సంపూర్ణము

అనుబంధము



కాంత— హిందూస్తాని తోడి ఏకతాళము

ఆహాహా యీజగతికి జూడగ వేశ్యలె ధీరులుగా? ॥ఆ॥

ముదముజూపగ మదముబూనుగ యెదదడలచిమారంగ ॥ఆ॥



పతి— 2 హిందూస్తాని కాఫీ ఏకతాళము

కిలికీ మిటారీ కాయజు కటారీ

అలుకాలేల నీకు బలుకాకనాతో

కాంచనమా [illegible] లతో కడుకోపమేలనే

కాయజుబారికి తాళగజాల మోహనాంగిరో వేడెదజాల

నన్ బాయుటకిది మేల సుగుణ [illegible] దిమేల వినుబాలా ॥ఆ॥



కాంత— 3 జైలాగ్

వినువిను విను నీకైవా [illegible] నియు జేసికో — వేశ్యను

వినున్ వినకయు [illegible] పురుషు — వేదవాక్యమిది

వినుమింకన్॥



పతి— చాలుచాలని - [illegible] - [illegible] దవుగురువని

[illegible] వేళ [illegible] ని - [illegible] - [illegible] నిటున

లుకమంగనే॥ చా॥

వేశ్యలు— 4 పాట డ్యాన్సు

మహారాజ సుగుణాధారా — మముబ్రోవుము శౌర్య
గావన్ — కరుణన్ వేగన్ — మముగను (హా) ॥మ॥
నీసరియెవరీ — భూస్థలి గనుగొన
భాసురగాత్రా — పరమపవిత్రా॥
వాసిగన్ — చేకొనగ — దగునిక — నీమదిన్ — రయమున ॥మ॥
మాదగుకోర్కెల — మహిందీర్చియువడి
సాదరముగ మము — సాకుము వేగన్ — జగదాధారా ॥మ॥

కాంతా— 5 హి॥ తోడి — రూపకతాళము

ఏమి సేతు? దైవఘటన — యెందుబోదు నేనిక...
కామితార్థదైవరాయ — కనియుబ్రోవవా...
నేరమేమి చేసియుంటినో? — నేనెఱుంగనే...
ధీరస్వాంత! ప్రాణకాంత; — దీననేలవా...
కారాగార మందునుంచుట — కారణంబదేమిహా...
నేరమున్న వేరుశిక్ష — నేర్పునించరాదొకో... ॥ఏ॥

కాంచ— 6 బేహాగ్ రాగము — ఏకతాళము

ఆహా! మామర్మముల్ దెలియ నెవరితరమౌ సల? ॥ఆ॥
ఇలమోహంబులా — పలువేసాంబులన్ — వడివేయుచునున్
ధనమార్జించగన్ — కామితంబులను మనుము — కాలంబుగడు
పుదుంగదా? ॥ఆ॥

కాంతా— 7 హిం॥ తోడి రూపకతాళము

నాథా! గహనబాధా! సైపగలేనే? ॥నా॥
చెరసాలలోనన్ను — జేర్చిబాధించితో
పరగ వనములకంప — భావ్యమనీకిది నా॥
ఎటుపోదు నేనింక యెవరింకదిక్కయ్యో నా॥
కటకట నాకిట్లుగల్గునంచెఱుగనే నా॥
తల్లిదండ్రులు నమ్మి — యుల్లముహర్షింప
కల్లమాటల దెల్పి — నిల్లాలి కీపాట్లు నా॥

ఉత్త... డైలాగు

మోహాము, దీర్పా కెందుబోయెదవే కలికిమితారీ కంతునికటారి !మో॥
కుందరదనా! యిందువదనామందగమనా! వినగదే॥
సుందరీ నిన్ - విడువజాల — పొందకుండ నేనికన్ ॥మో॥

కాంతా—చాల్ చాల్ నీచా సరసముదెలసెన్ - సఖులను గోరగదఁగనా ఛీ
పరనారీ మణులకోరా—దురితమౌ — నరకమౌ - దెలియవా?

ఉత్త—దురితమునరకమదెందుంగలదె దూరమునుండెదవేలనే బాలా

కాంతా—సరసుల కడియుఱ ? సరగున దెలియన్ = చాల్ చాల్
ఛీపో - సరగున నీచా

ఉత్త—సరసుడ నేనే—విరసము తేలను సరగునచెంతకు రా॥రా॥రా

కాంతా—దురితము కావ్యము - దూరమునుండుము - దుష్టుడ
ఛీ ఛీ పో.

---

9 హైలాగు

దుష్ట—చాల్ చాల్ నారీ యోరాజకుమారీ
కాంతా—ఏలను ఛీ పోరా నన్నిటు కోరతీరా
దుష్ట—సఖి వినవా?
కాంతా—ఓరీ నీవు మనవా
దుష్ట—బరహింసలు - కాంతరో పాపముగాదా యిల
కాంతా—పరనారిని - గోరుట - పాపముగాద ధర
దుష్ట—పరసఖివాదువా?
కాంతా—కుమారినీవెఱుగవా?
దుష్ట—సరి సరి కాంతా సరసకురావా?
కాంతా—సరసమదేరా సరగునపోరా?
దుష్ట—నారీ! వయ్యారీ! చిన్నారీ! మితారీ!
కాంతా—యేలను ఛీ పోరా నన్నిటు కోరతీరా
దుష్ట—చాల్ చాల్ నారీ యోరాజకుమారీ

పల్లవి—   10 బేహాగ్ రాగము-ఆదితాళము

వేశ్యలగూడుట వెతలగునండీ వెడగుమూనుడిక - విటులందరును ॥ వే॥
మోహము జూపించి ముద్దులదిపపించి — మంచియుతేల్ప
రుగా విటులకా - ముంచియు తేల్పరుగా ॥వే॥
మాన్యములమ్మించు — రాజ్యములమ్మించు - యిల్లూ వాకిలి
సున్నా - విటులకుయిల్లూ వాకిలీ సున్నా ॥వే॥
దాసునిగాజేసి వాసియుదెగగోసి - వరుసగ క్షౌరము జే
యుగా - వేశ్యల్ వరుసగ క్షౌరము జేయుగా ॥వే॥

కాంచ—　　11　　10 పాటయే

ప్రితా—　　12 హిం॥ తోడి ఏకతాళము

అకటా యటుగాంచెదను నాప్రాణేశ్వరునినే ॥న॥
ఘోరుడనయ్యెనే - బారగదోలితి
నాటినివనమునకు - గురుపాపుడనై ॥య॥
మానినిమెంత్రైన — నసితివోలేదోకో
కాననమృగములవే - కసిమ్రింగెనేసిన్ ॥న్న॥

— —

కాం—　　13 ఫీలు-ఏకతాళము

కరుణజూపవా నాధా వైరివినాశన
ధరణిపాల వందనీయ దరుణిబ్రోవవా ॥క॥
కాం తా మ తి కీ క ష్ట ము ల్
కడతేర్పరావా నాథా
కష్టదశలనొనరుంటి బ్రోవరావే ॥క॥

— —

ప్రితా—　　14 హిం॥ తోడి—ఆటతాళము

అయ్యోనా కాంతామతి కాంతామతి పోయెను హా! హా! ॥అ॥
పా పు డ నే ని ల
పడరాని పాట్లెనోన్ని పత్నికిడియు
పంపియుంటిని కానలకు పాపమునకి
బాలపులీల నుండెనో కానలాదు
వేశ్యచే నిట్లుగల్లగా వెతలునాకు అయ్యో॥

— —

కాంతా— 15 హిం॥ తోడి-ఏకతాళము.

అకటా ! యెటుదోచదుగా? యీ గహనమున-జ-న- ॥అ
నాధా ! యీగతి — శార్దులనొంచెదు- నగనిబాధవపుగా
మా న స ము న
క్రూరులుగని — మానినిబాలకి - సారెకుభయ చునూ ॥స
ద రి జే ర గ వా
మారశరీరా - సుహితవిహారా - మనగలనే? ధీరా॥
నిన్ గ న క ని ల అ॥

1-2 రాజకుమారులు, 16 జైలాగ్.

1, రాజ॥ చెలియనీకు కౌగిలొసగి - చేతఁజేర్పరాగదే.॥చె॥
కలికి ! యీమరుతూపుల - కిలను తాళఁజాలసుంక
చలమేలను - నరువేకొను - జలజానన! సుందరమన ! ॥చె
కాంతా—చాలునుహోవన్నా ! నీసరసమెల్ల దెలిసెసుగా ॥చా॥
పరతరుణుల సేయఁగోరగ - పాపమునుచెదలదగ ? ॥చా
2, రాజ —చాలయిటు యీ బింక-నిను - సరసమగునె దల్పఁగనూ?
కానవుమున్ని ధరణిగల - కాముకోటిజన్నివట్టి
మానినిచరిత్రమొగు - మహాని వినవె కామిని ! ॥చా
కాంతా—కాననెవరు లేరటంచు నెంచియు - మానసమున అనుమాన
మువదలియు పాత్రాపాత్రవిచారణసల్పక - పలుకుచుంటి
వేమందుమునిన్నిఁక - ఏమనిపేర్కొలితిమూఢాత్ముగా మానవా
ముడా ఛీ ఛీ. ॥చా

చంద్రి 17 డైలాగ్,

కొమ్మర్ఝుంఝుమ్మను - తుమ్మెదలరొదవిని
నిమ్మళించలేనెమది - యాహాహా
చూడచూడనిటు చోద్యమయ్యెనాకు - సుందరాంగి యిదివిన
కనగన్ యింపుగాన్ - సొంపుగాన్ - పెంపుగాన్ - అహా
యుండెమజూడుము యీలతలన్.

చెలి॥ కీరశారికా కిలికిలరవములు - కీరవాణిబల్ తీరుగ నుండెను.
కోకమన్మథుడు - జేరిబాణముల - నారీమణుల పయి నడ
పెనోయనుగా?
కూయుసాగెన్ - కుతుకముతోడన్॥
చంద్రువదనా! సుందరనయనా! ॥కీ॥

చంద్రి॥ ఈయుద్యానము - లుంపుగనుండెన్ - యిందిరాక్షిరో ?
యిదెనీవుగనుమా !
విరులసొంపు-తరులపెంపు-నారులకింపు-బారులసొంపు యీ

చంద్రి॥ 18 హిం॥ తోడి—ఏకతాళము.

ఆహాహా! యీయువకునిసరియగు - పురుషునిగంటిమ? వహ్వా
వహ్వా !
కంతు జయంతు వసంతుల మిగిలెన్ - కాంతరో ! వీనిపై
గల్గెను కాంతుల్
పూర్ణచంద్రుని గేరెడిమోమున్ - భుజములు గిరులన బో
లెన్ గనగన్.
కర్ణములెంచన్ - శిరిలనుమించన్ కనులనుగాంచన్
కమలములనగన్ ॥ఆ॥

ఉత్త॥ 19 ముఖారి—ఆదితాళము.

ఆహా, కామినీ, కనుపడవై...తివ?
కానలోనిన్ను నే కనుగొనియుండితి
చానరో, నిన్నుఁగాంచ - చాలనునేఁక ॥ఆ॥

దుష్ట॥ 20 ముఖారి—ఆదితాళము,

ఆహా ! కాంతరో, కనుపడవై...తివ?
రాజ్యముగోల్పోతి — రామరో, నిన్గని
వ్యాజముఁపన్నిటు - వ్యర్థడనైతిగ ॥ఆ॥

దొంగ 21 ముఖారి—ఆదితాళము.

యాడపోతివె ? ఓ ఆడమడిశా (యాడపోతివే?
పెళ్ళిసేసుకుంటాననీ — పారిపోతివె? ఆడమడిశా, ॥యా॥

2 రాజకుమారులు 22 ముఖారి—ఆదితాళము

ఆహా, మానినీ, కనుపడనై...తివ?
నమ్మకముతో మనమ్మ — సమ్మతిపరచి
కొమ్మరో, దుస్తుల-కొనిచనియుంటివా? ॥ఆ॥

పరితా॥ 23 ముఖారి—ఆదితాళము.

హాకాంతామతీ, కనుపడవై...తివ?
విన్ను నేగోల్పోతి—నిముసములోననే
నన్నుతాంగిరో, నే—నిన్నుఁకఁగాంతునా? ॥హా॥

కాం॥ 24 మోహనరాగము-ఏకతాళము.

కరుణగాంచి - కటాకరించి-బ్రోవుమా నాథా,
పడతి కష్టములెన్నో నేను-బ్రతుకజాలఁ? ప్రాణనాథ
కడకుమిమ్ముఁ గాంచియుండిటి-కష్టములఁ గట్టుబెట్టి
క్రూరులచేఁబడి-కుందియున్నదా
కృపచేగాంచియు-కూరిమిఁబెంచియు॥క॥

—

జయంతజయపాలము:

గ్రంధకర్త—బద్దిరెడ్డి కోటీశ్వరరావుగారు.

ఒకవంక వేశ్యాపిశాచి మాయోపాయములు; ఒకవంక బాల్యమిత్రుల ప్రేమావలోకనము; ఒకవంక తుచ్ఛమోహసామ్రాజ్యమున గలుగు యిక్కట్లు; ఒకవంక రాకుమారిణి వ్యభిచారిణియై కత్తిచేతను భర్తను భయంకరముగ హత్యజేయుట; ప్రాణమిత్రుని దుస్థితి పతివ్రతాశిరోమణివలన మృతకుమారుకు పునర్జీవితుడగుట; భార్యల విడిచి వరాంగనాలోలురైన పురుషులు పడెడి పాట్లన్నియు నిందు జక్కగా వర్ణింపబడినవి—ఇందు మేదరవాని మేలపాటలు; మహారాజపుత్రిక వ్యభిచారము, ప్రాణమిత్రుని పరితాపము, పతివ్రతామహాత్మ్యముమృదుమధురశైలిలో వర్ణింపబడినవి. చదివినకొలది మేన బులకలుజనింపక మానవు. గద్య, పద్యములు, హృద్యముగనుండును—

వెల రు, 0—12—0

వలయువారు:—జనరల్ బుక్ డిపో, బెజవాడ.

	మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA 106 B 129
పుస్తకం పేరు	సౌందర్యలహరి
తారీఖు	25/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	97
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	NO
తయారు చేసినది	Hema
పేజీలు విడదీసినది	Thasen
స్కాన్ చేసినది	Hema
పరీక్ష చేసినది	RAMYA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
స్కాన్ చెయ్యనివి	
తప్పులు	NO
పరిస్థితి	Good